జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాపాలన
NEWS IS RIGHT
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*
https://prajapalana.com/epaper.php

ప్రజాపాలన దినపత్రికలో
మంత్లీ అడ్వర్టైజ్‌మెంట్స్
4x5. Rs. 13,000/- p.m.
8x10. Rs. 24,000/- p.m.
12x10. Rs. 36,000/- p.m.
5 లైన్ల క్లాసిఫైడ్ యాడ్ రూ.5000/- p.m.
Quarter Page (16x20) Ad (1st Page) Rs. 96,000/- p.m.
Contact : 8886022523, 9000621111, 9948725373

సంపుటి 7 సంచిక 306 | హైదరాబాద్, జనవరి 18 గురువారం 2024 | 8 పేజీలు | వెల : 5.00

# భూకబ్జాదారులపై ఉక్కుపాదం..

## పోలీసుల అదుపులో కార్పొరేటర్, మాజీ కౌన్సిలర్..



హైదరాబాద్: భూ దందాగాళ్లపై క్రిమినల్ కేసులు పెట్టే పనికి శ్రీకారం చుట్టారు కరీంనగర్ కమిషనరేట్ పోలీసులు. కరీంనగర్‌లో వేళ్లూనుకున్న అక్రమార్కులపై కొరడా ఝులిపించే పనిలో నిమగ్నం అయ్యారు. ఇందు కోసం ఏర్పాటు చేసిన 'సిట్' కార్య రంగంలోకి దిగింది. సిట్ చేప ట్టిన ఫస్ట్ ఇన్వెస్టిగేషన్ కేసులో ఇద్దరి అరెస్ట్ జరగడంతో కరీంనగర్ అక్రమార్కుల్లో దడ మొద లైంది. బుధవారం బీఆర్ఎస్ పార్టీ కార్పొరేటర్ తోట రాములు, చీటీ రామారా వులను వన్ టౌన్ పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ కేసులో నిమ్మశెట్టి శ్యాం అనే మరో వ్యక్తిపైనా కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

**రాష్ట్రంలోనే సంచలన కేసు..**

కరీంనగర్ భగత్ నగర్‌లోని కొత్త రాజిరెడ్డి అనే వ్యక్తికి చెందిన భూమి విషయంలో చీటి రామారావుతో పాటు బీఆర్ఎస్ నాయకులు జోక్యం చేసుకుని తనను ముప్పు తిప్పలు పెడుతున్నారని ఆరోపించారు. బాధితుని ఆరోపణలపై అప్పటి అధికారులు నిందితులపై చర్యలు తీసుకోవడంలో మీనామేషాలు లెక్కించారు. ఈ వ్యవహారంపై తనకు న్యాయం చేయాలంటూ స్టేషన్ల చుట్టూ ప్రదక్షిణలు చేసినా అధికారులు పట్టించుకోని పరిస్థితి ఏర్పడింది. దీంతో బాధితుడు రాజిరెడ్డి మీడియా ముందుకు వచ్చి తనకు జరిగిన అన్యాయాన్ని చెప్పుకున్నా ఫలితం లేకుండా పోయింది. తాజాగా కరీంనగర్ సీపీ అభిషేక్ మహంతిని కలిసి బాధితుడు తనకు జరిగిన అన్యాయాన్ని విన్నవించాడు. దీంతో ఈ కేసు పూర్వాపరాలు పరిశీలించిన పోలీసు అధికారులు బీఆర్ఎస్ కార్పొరేటర్ తోట రాములు, చీటి రామారావు, నిమ్మశెట్టి శ్యాంలపై ఐపీసీ సెక్షన్ 447, 427 r/w34లలో కేసు నమోదు చేశారు. ఇందులో కార్పొరేటర్ తోట రాములు, చీటి రామారావులను బుధవారం అరెస్ట్ చేసినట్టు కరీంనగర్ వన్ టౌన్ పోలీసులు తెలిపారు.

**లోతుగా దర్యాప్తు..**

కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో జరిగిన భూ దందాల విషయంలో పోలీసులు ఫిర్యాదు రాగానే హడావుడిగా కేసులు నమోదు చేయడం లేదు. బాధితులు ఇచ్చిన ఆధారాలను క్షుణ్ణంగా పరిశీలించి, అక్రమార్కులు ఏ విధంగా బలయ్యారు అన్న వివరాలను సేకరిస్తున్నారు. బాధితులు ఇచ్చిన ఆధారాలను క్రాస్ చెక్ చేసుకుని సరైనవేనని నిర్ధారించుకున్న తరువాతే క్రిమినల్ చర్యలు తీసుకుంటున్నారు.

**శాఖాపరంగానూ ఆరా..**

భూదందాలకు సంబంధించిన ఘటనల్లో బాధితులు ఇచ్చిన ఫిర్యాదుల విషయంలో పోలీసు విభాగానికి చెందిన అధికారులు ఏం చేశారన్న కోణంలో కూడా సిట్ ప్రత్యేకంగా దర్యాప్తు చేస్తున్నట్టు సమాచారం. (మిగతా 7లో..)

## తెలంగాణలో..
# అదానీ గ్రూప్ రూ.12,400 కోట్లు పెట్టుబడి

**అదానీ గ్రూప్‌తో రూ.12,400 కోట్ల విలువైన ఒప్పందాలను కుదుర్చుకున్న తెలంగాణ ప్రభుత్వం**
**దావోస్‌లో మూడో రోజు కొనసాగుతున్న సీఎం రేవంత్ రెడ్డి పర్యటన**



దావోస్, ప్రజాపాలనప్రతినిధి: స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి మూడోరోజు పర్యటన కొనసాగుతోంది. 'ప్రపంచ ఆర్థిక వేదిక' సదస్సులో పాల్గొనేందుకు వెళ్లిన సీఎం రేవంత్ రెడ్డి.. బుధవారం పలువురు పారిశ్రామికవేత్తలతో భేటీ అయ్యారు. అదానీ గ్రూప్ ఛైర్మన్ గౌతం అదానీ, టాటాసన్స్ ఛైర్మన్ చంద్రశేఖరన్‌తో ఆయన సమావేశమయ్యారు. తెలంగాణ ప్రభుత్వం ఇటీవల రూ.12,400 కోట్లకు పైగా అదానీ పోర్ట్‌ఫోలియో కంపెనీలతో నాలుగు అవగాహన ఒప్పందాలు (ఎంఓయూలు) కుదుర్చుకుంది. దావోస్‌లో జరిగిన వరల్డ్ ఎకనామిక్ ఫోరం 2024లో ఎంవోయూలపై సంతకాలు జరిగాయి. న్యూస్ ఏజెన్సీ ANI ప్రకారం , గౌతమ్ అదానీ నేతృత్వంలోని అదానీ గ్రూప్ గ్రీన్ ఎనర్జీని ఉపయోగించే 100 మెగావాట్ల డేటా సెంటర్‌లో రూ. 5,000 కోట్ల పెట్టుబడి పెట్టనుంది. అంతేకాకుండా, అదానీ గ్రీన్ రూ. 5,000 కోట్లకు పైగా ఉపయోగించి రెండు పంప్ స్టోరేజీ ప్రాజెక్టులను ఏర్పాటు చేయనుండగా, అదానీ డిఫెన్స్, ఏరోస్పేస్ రాష్ట్రంలో కౌంటర్-డ్రోన్, క్షిపణి సౌకర్యాలను ఏర్పాటు చేయడానికి రూ. 1,000 కోట్ల పెట్టుబడి పెట్టనున్నాయి. దీంతో పాటుగా సీఎం రేవంత్ రెడ్డి జేఎస్‌డబ్ల్యూ గ్రూప్ ఛైర్మన్ సజ్జన్ జిందాల్, గ్లోబల్ హెల్త్ స్ట్రాటజీ వైస్ ప్రెసిడెంట్ విలియం వార్, వీఆర్ఎల్‌డీసీ ప్రతినిధులను కలిశారు. రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను సీఎం వారికి వివరించారు. రేవంత్ వెంట మంత్రి శ్రీధర్‌బాబు, అధికారులు ఉన్నారు.

**రూ.2000 కోట్ల భారీ పెట్టుబడులు..1500 కొత్త ఉద్యోగాలు..**

తెలంగాణలో ఔషధాల ఆవిష్కరణ, అభివృద్ధి సేవలను విస్తరించేందుకు ఆరాజెన్ లైఫ్ సైన్సెస్ మరిన్ని పెట్టుబడులకు సిద్ధమవుతోంది. ఈ మేరకు రూ.2,000 కోట్ల కొత్త పెట్టుబడులకు రాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందం చేసుకుంది. 1,500 కొత్త ఉద్యోగాలను అందించేలా తమ ప్రాజెక్టులను విస్తరించనుంది. తెలంగాణలోని మల్లాపూర్‌లో ప్రస్తుతం ఉన్న సదుపాయాన్ని మరింత పెంచుకోవడానికి కొత్త పెట్టుబడులు పెడుతోంది. దీంతో ఆసియాలోనే ఔషధ పరిశ్రమకు హబ్‌గా పేరొందిన హైదరాబాద్ స్థానం మరింత సుస్థిరమవనుంది. దావోస్‌లో జరుగుతున్న వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ సదస్సులో భాగంగా ఆరాజెన్ లైఫ్ సైన్సెస్ సీఈవో మణి కంటిపూడి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో భేటీ అయ్యారు. (మిగతా 7లో..)



# కాటేదాన్‌లో భారీ అగ్నిప్రమాదం

**డ్రమ్స్ కంపెనీలో ఒక్కసారిగా ఎగసిన మంటలు**

రంగారెడ్డి : జిల్లా పరిధిలోని కాటేదాన్ పారిశ్రామిక వాడలో తెల్లవారుజామున భారీ అగ్నిప్రమాదం జరిగింది. నేతాజీనగర్‌లోని ఏషియన్ బ్యారల్స్ డ్రమ్ముల తయారీ కంపెనీలో మంటలు చెలరేగాయి. కంపెనీలో అగ్నికీలలు ఎగిసిపడటంతో ఆ ప్రాంతంలో పొగలు దట్టంగా అలుముకున్నాయి. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది ఘటనాస్థలానికి చేరుకుని మంటలను అదుపు చేశారు. షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగినట్లు తెలుస్తోంది. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. అగ్నిప్రమాదం కారణంగా స్థానికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు.

## నేటి నుండి రైతుల ఖాతాల్లోకి..
# రైతు బంధు నిధులు




హైదరాబాద్: తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం రైతు బంధు నిధులు విడుదల చేసేందుకు సన్నాహాలను ప్రారంభించింది. ఈ మేరకు కీలక వివరాలను సేకరించడంతోపాటు.. ఒకేసారి నిధుల విడుదల కోసం కసరత్తులను ప్రారంభించింది. ఈ క్రమంలో రైవంత్ సర్కార్.. రైతు బంధు నగదు విడుదలపై కీలక అప్డేట్ వచ్చింది. ఈ నెలాఖరులోగా రాష్ట్ర రైతుల ఖాతాల్లోకి రైతుబంధు నగదు జమవుతుందని వ్యవసాయ శాఖ మంత్రి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్పష్టంచేశారు. బుధవారం నిజామాబాద్ జిల్లాలో పర్యటించిన తుమ్మల నాగేశ్వరరావు.. రైతు బంధు నిధుల విడుదలపై మాట్లాడారు. నందమూరి తారక రామారావు స్ఫూర్తితో రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతాంగ సంక్షేమానికి కృషి చేస్తుందన్నారు. ఆంధ్రానగర్ లో ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ చేసిన మంత్రి తుమ్మల.. నిజామాబాద్ జిల్లా వ్యవసాయానికి పెట్టింది పేరంటూ పేర్కొన్నారు. ఎన్టీఆర్ నేటికీ తన ఆదర్శ నాయకుడంటూ మంత్రి పేర్కొన్నారు. (మిగతా 7లో..)

# కాంగ్రెస్ ఎమ్మెల్సీలుగా మహేష్ కుమార్, బల్మూరి..



హైదరాబాద్: కాంగ్రెస్ సీనియర్ నేత అద్దంకి దయాకర్‌కు ఆ పార్టీ షాక్ ఇచ్చింది.. ఎమ్మెల్సీ అభ్యర్థిగా దయాకర్ పేరును నిన్న ప్రకటించగా నేడు ఆయనను మార్చేశారు.. తాజాగా ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ అభ్యర్థుల విషయంలో కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం స్పష్టత ఇచ్చింది. రెండు ఎమ్మెల్సీ స్థానాలకు అభ్యర్థులను ప్రకటించే విషయంలో తీవ్ర తర్జనభర్జనల అనంతరం అభ్యర్థులను ఖరారు చేసింది. పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్, ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర అధ్యక్షుడు బల్మూరి వెంకట్‌ను బుధవారం అధికారికంగా ప్రకటించింది.

# జిహెచ్ఎంసిలో పవర్‌కట్..



హైదరాబాద్: హైదరాబాదీలకు బిగ్ అలెర్ట్. నగరంలో పలు చోట్ల.. బుధవారం నుంచి పవర్ 'కట్'లు మొదలయ్యాయి. ఈ విషయాన్ని టీఎస్ఎస్‌పీడీసీఎల్ ఎండీ ముషారఫ్ తన ట్విట్టర్ ఖాతాలో పేర్కొనడంతో పాటు.. విద్యుత్ సంస్థ తమ అధికారిక వెబ్‌సైట్‌లోనూ భాగ్యనగరంలో ఎక్కడెక్కడ.. ఎన్ని గంటలు పవర్ కట్ అవుతుందన్న విషయాన్ని కూడా వెల్లడించింది. నగరంలో జనవరి 17 నుంచి ఫిబ్రవరి 10 వరకు రెండేసి గంటల పాటు కరెంట్ కోతలు ఉంటాయని స్పష్టం చేసింది. ఆదివారాలు, పండుగ దినాల్లో తప్ప.. మిగిలినన్ని రోజులు ఈ పవర్ కట్ షెడ్యూల్ అమలవుతుంది. ఈ కరెంట్ కోతల షెడ్యూల్‌పై ట్విట్టర్‌లో పేర్కొన్న టీఎస్ఎస్‌పీడీసీఎల్ ఎండీ ముషారఫ్.. వార్షిక నిర్వహణ పనుల్లో భాగంగానే ఈ కోతలని చెప్పారు. ప్రజలకు కలిగే అసౌకర్యానికి చింతిస్తున్నామని, జీహెచ్ఎంసీ పరిధిలోని పలు ప్రాంతాల్లో పవర్ కట్స్ ఉంటాయని పేర్కొన్నారు. మెయింటెనెన్స్ పనుల్లో భాగంగా విద్యుత్ తీగలపైకి పెరిగిన చెట్లకొమ్మలు తొలగించడం, విద్యుత్ లైన్లను సరిచూసుకోవడం, అవసరమైతే కొత్తవాటిని వేయడం వంటివి ఉంటాయని.. నిర్వహణ పనులు జరిగే ప్రాంతాల్లో మాత్రమే పవర్ కట్స్ ఉంటాయని పేర్కొన్నారు. పవర్ కట్స్ ఉంటాయని చెప్పినంత మాత్రాన ప్రతిరోజూ ఉండవని, ఒక్కో ఫీడర్‌లో ఒక్కో రోజు మాత్రమే ఉంటాయని పేర్కొన్నారు. జీహెచ్ఎంసీ పరిధిలో దాదాపు 3 వేల ఫీడర్లు ఉన్నాయని, ఆయా ఫీడర్ల పరిధిలో రెండు గంటలు కోతలు ఉంటాయని తెలిపారు. సమ్మర్ డిమాండ్‌ను తట్టుకునేందుకు ప్రతి సంవత్సరం నవంబర్-జనవరి మధ్య వార్షిక నిర్వహణ పనులు ఉంటాయని, కానీ ఈ ఏడాది అసెంబ్లీ ఎన్నికల కారణంగా ఇవి ఆలస్యమైనట్టు ఫారూఖీ వివరించారు.

స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్
SNEHA MACS | SNEHA CLUB | SNEHA GROUP OF ORGANISATIONS 23 YEARS CELEBRATIONS
(Regd. No.AMC/VSP/DCO/2008/2446 Dated 07-03-2008)
BENEFITS
- Safe and confidential
- High rate of Interest On Deposits
- No Income Tax deduction on Interest Payment
- Financial growth to all
- Support Your Business
- Easy Sanction of loan to share holders
- Dividend paid to the Share holders (since 10 Years)

Schedule of Interest Rates on Fixed & R.D.Accounts

| Term | | General | Senior Citizens |
|---|---|---|---|
| 91 Days | - 179 Days | 8.25% | 8.75% |
| 180 Days | - 1 Year | 9.25% | 9.75% |
| 1Year | - 2 Years | 10.25% | 10.50% |
| 2 Years | - 3 Years | 10.50% | 10.75% |
| 3 Years | - 5 Years | 11.00% | 11.50% |
| Above 5 Years | | 12.00% | 12.50% |
| Saving Bank A/C | | 5.00% | 5.00% |
| Recurring deposit | | 6.00% | 6.50% |

Money Multiplier Scheme
Your valuable money is Double in 7 Years
Minimum 10,000/- and above
SPS
సంవత్సరానికి11.00%వడ్డీ ఇవ్వబడును. మీ డిపాజిట్ పై లభించే వడ్డీ
రూ. 1,00,000/- రూ. 11,000/-
రూ. 5,00,000/- రూ. 55.000/-
రూ. 10,00,000/- రూ. 1,10,000/- *షరతులు వర్తిస్తాయి
ఆంధ్రప్రదేశ్ : విశాఖపట్నం : 0891-2791205,9246663046,7660027696 చింతలపూడి : 7660027675
తెలంగాణ : హైదరాబాద్ : 040-23233989, 7660027682 పొన్నూరు : 9618444604
ఆంధ్రప్రదేశ్ : డోర్.నెం.50-61-3, సీతంపేట, రాజేంద్రనగర్, విశాఖపట్నం-530016
తెలంగాణ : డోర్.నెం. 6-29+3,మూడవ అంతస్తు , దౌలత్‌ప్లాజ, లక్డీకాపూల్, హైదరాబాద్-500 004.
E-mail:snehamacsltd@gmail.com

# తెలుగు ప్రజల ఆరాధ్య నటుడు, నాయకుడు నందమూరి తారక రామరావు

నేడు ఆయన 28వ వర్ధంతి రాముడు, కృష్ణుడు, రావణుడు, దుర్యోధనుడు లాంటి పౌరాణిక పాత్రల్లో నటించి తెలుగు వారి గుండెల్లో చిరస్మరణీయుడిగా నిలిచిన యుగపురుషుడు ఎన్టిఆర్. జానపదం, సాంఘికం, పౌరాణికం అనే తేడా లేకుండా అన్ని పాత్రల్లో జీవించిన విశ్వ విఖ్యాత నటసార్వభౌముడు నందమూరి తారక రామారావు కృష్ణా జిల్లా నిమ్మకూరులో 1923 మే 28న జన్మించారు. ఆయన తల్లిదండ్రులు లక్ష్మయ్య చౌదరి, వెంకట రామమ్మ. ఎన్టిఆర్ పాఠశాల విద్య విజయవాడ మున్సిపల్ హైస్కూల్లో పూర్తి చేసి ఎస్ ఆర్ ఆర్ కాలేజీలో చేరాడు. కళాశాల విద్య కొనసాగుతుండగానే మేనమామ కూతురు బసవ తారకంను వివాహమాడి గుంటూరు ఆంధ్రా క్రిస్టియన్ కాలేజీలో బిఎ చేశారు. ఎన్టిఆర్‌కు మొదటి నుంచి నాటక రంగంపై మక్కువ ఎక్కువ. విజయవాడ ఎస్ ఆర్ ఆర్ కాలేజీలో చదువుతున్నప్పుడు నాగమ్మ పాత్ర వేశారు. నూనూగు మీసాలు తీసేందుకు ససేమిరా అనడంతో ఆ పాత్రకు మీసాల నాగమ్మ అని పేరు తగిలించారు. గుంటూరు క్రిస్టియన్ కళాశాలలో చదువుతున్నప్పుడు నేషనల్ ఆర్ట్ థియేటర్‌ను ఏర్పాటు చేసి జగ్గయ్య, ముక్కామల, నాగభూషణం తదితరులతో "చేసిన పాపం" వంటి నాటకాలు ఆడారు. సినిమా రంగంపై మక్కువతో మంగళగిరిలో సబ్ రిజిస్ట్రార్‌గా చేస్తోన్న ఎన్టిఆర్ చెన్నై



ట్రేన్ ఎక్కేశారు. తొలి అవకాశం 'పల్లెటూరి పిల్ల' సినిమాకు వచ్చినా విడుదలైంది మాత్రం 'మనదేశం' చిత్రం. షావు కారు చిత్రం తరువాత నివాసాన్ని చెన్నై థౌజండ్ లైట్స్ ప్రాంతానికి మార్చుకున్నారు. విజయావారి బ్యానర్‌పై వచ్చిన పాతళభైరవి, మల్లీశ్వరి, పెళ్లిచేసి చూడు, చంద్రహారం చిత్రాలు ఎన్టిఆర్‌ను తిరుగులేని నటుడిగా నిరూ పిం చాయి. మాయాబజార్, లవకుశ, శ్రీకృష్ణార్జున యుద్ధం, భీష్మ, భూకైలాష్, నర్తనశాల, పాండవ వనవానం, శ్రీ వెంకటేశ్వరస్వామి మహత్యం, మహామంత్రి తిమ్మరుసు, దానవీరశూరకర్ణ చిత్రాలు విశ్వ విఖ్యాత ఎన్టి రామారావును మకుటం లేని మహారాజుగా నిలబెట్టాయి. కన్యాశుల్కం, గుండమ్మకథ, అడవిరాముడు, వేటగాడు, గజదొంగ, డ్రైవర్ రాముడు, సర్దార్ పాపారాయుడు, కొండవీటి సింహం, జస్టిస్ చౌదరి, బొబ్బిలిపులి చిత్రాల్లో ఆయన విలక్షణ నటనను ప్రేక్షకులు ఎప్పటికీ మరిచిపోరు. ఎన్టిఆర్ నటించిన చివరి చిత్రం మేజర్ చంద్రకాంత్. తన కెరీర్లో ఆయన దాదాపు 320కి పైగా చిత్రాల్లో నటించారు. చిత్ర సీమలో నెంబర్ వన్‌గా నిలిపిన అభిమానులకు, ప్రజలకు సేవ చేయాలని తలిచిన ఎన్టిఆర్ తెలుగుదేశం అనే రాజకీయపార్టీ స్థాపించారు. పార్టీ స్థాపించిన తొమ్మిది నెలల కాలంలోనే వటవృక్షం లాంటి కాంగ్రెస్ పార్టీని మట్టికరిపించి ఆంధ్రప్రదేశ్‌లో తొలి కాంగ్రెసేతర ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారు. తెలుగువాడి ఆత్మగౌరవం పేరుతో ప్రచార రథంపై సుడిగాలి పర్యటన చేశారు. అంతర్గత కుమ్ములాటలో కొట్టుమిట్టాడే కాంగ్రెస్ నాయకులు ఢిల్లీ అధిష్టానం చేతిలో కీలుబొమ్మలుగా మారడాన్ని ప్రచారాస్త్రాలుగా చేసుకుని ఆయన చేసిన ప్రసంగాలు తెలుగువారి గుండెల్లో పౌరుషాగ్నిని నిలిపాయి. పేదవాడి కడుపు నింపే రెండు రూపాయలకు కిలోబియ్యం, సగం ధరకే చేనేత వస్త్రాలు, రైతన్నకు సబ్సిడీపై విద్యుత్ తదితర ప్రజాకర్షక, ప్రజాసంక్షేమ పథకాలు తిరుగులేని విజయాన్ని అందించాయి. ఆడిన మాట తప్పని "అన్న"ఎన్టిఆర్ అధికారంలో కొనసాగినంత కాలం సంక్షేమ కార్యక్రమాలను అమలు చేశారు. నాదేండ్ల బాస్కర రావు నుంచి వెన్నుపోటు ఎదుర్కొన్న ఎన్టిఆర్ మరోసారి ప్రజా తీర్పు కోరి తిరుగులేని మెజార్టీ సాధించి అధికారాన్ని కైవసం చేసుకున్నారు. 1985 ఎన్నికల్లో ఘన విజయం సాధించిన ఆయన 1989 ఎన్నికల్లో ఓటమి చెందారు. రాష్ట్రంలో కాంగ్రెస్‌కు చుక్కలు చూపించిన ఎన్టిఆర్ దేశవ్యాప్తంగా ప్రతిపక్షాలను ఐక్యపథంలో నడిపించి నేషనల్ ఫ్రంట్ ఏర్పాటు చేశారు. కేంద్రంలో తొలి సంకీర్ణ ప్రభుత్వ ఏర్పాటు చేయించారు. తిరిగి 1994లో రాష్ట్ర చరిత్రలోనే అత్యధిక అసెంబ్లీ స్థానాల్లో విజయ దుందుబి మోగించి అఖండ మెజార్టీతో అధికారం చేపట్టారు. తెలుగు దేశం పార్టీలో అంతర్గత పరిస్థితుల కారణంగా ఎన్టిఆర్ నుంచి చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి పీఠాన్ని హస్తగతం చేసుకున్నారు. 1996 జనవరి 18న ఎన్టిఆర్ గుండెపోటుతో మరణించారు. భౌతికంగా ఆయన దూరమైనా ప్రజలు, అభిమానుల గుండెల్లో చిరస్మరణీయుమైన స్థానాన్ని సంపాదించుకున్నారు.

## వినాయకుడి గుడిలోఅన్నదాన కార్యక్రమం శుభాకాంక్షలు తెలిపిన కమ్మ సంఘం



మధిర జనవరి 17 ప్రజాపాలన ప్రతినిధి పట్టణ పుర ప్రముఖులు, డాక్టరేట్ అవార్డు గ్రహీత, సేవా తత్పరుడు, కమ్మ సంఘం సభ్యులు శ్రీ మాన్ కోమటిడ్డి శ్రీనివాసరావు జన్మదిన సందర్భంగా వారికి కమ్మ సంఘం సభ్యుల తరఫున మిత్రులు శ్రేయోభిలాషుల తరఫున జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ వారికి నిండు నూరేళ్ల అష్టైశ్వర్య సుఖశాంతులతో తులతూగాలని ఆ భగవంతుని ప్రార్థిస్తూ ఈరోజు మెయిన్ రోడ్ లో గల గణేష్ టెంపుల్ వద్ద వారి మిత్రులు శ్రేయోభిలాషి చెరుకూరు నాగార్జున ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు

## శ్రీ అభయ ఆంజనేయ స్వామి దేవాలయంలో ఆర్థిక సాయం



మధిర జనవరి17 ప్రజా పాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో బుధవారం నాడు ఇల్లెందులపాడు గ్రామంలో ఉన్న శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయములో ఒక సంవత్సరం నకు సరిపడా నిత్య పూజకు కావలసిన దీప ,ధూప ,నైవేద్య పూజా సామాగ్రిని సామినేని రామనాథం, సుజాత దంపతులు గుడి పూజారి అయిన రాయప్రోలు ఫణి కుమార్ కి నిత్య పూజకు కావలసిన పూజ సామాగ్రిని అందించడం జరిగినది.

# రంగంలోకి రాజస్థానీ...

హైదరాబాద్, జనవరి 17,:ప్రజాపాలన ప్రతినిధి: పార్లమెంట్ ఎన్నికలకు ఇంక నోటిఫికేషన్ విడుదల కాకముందే భారతీయ జనతా పార్టీ అనేక అస్త్ర శస్త్రాలను సిద్ధం చేస్తోంది. ఇందులో భాగంగానే పలు రాష్ట్రాలపై ఫోకస్ పెట్టింది. దక్షిణాదిన భారతీయ జనతా పార్టీకి ప్రస్తుతం గట్టి పట్టు లేని నేపథ్యంలో ఈ రాష్ట్రాలపై దృష్టి సారించింది. దక్షిణాది రాష్ట్రాల్లో భారతీయ జనతా పార్టీకి కర్ణాటక తర్వాత తెలంగాణ రాష్ట్రంలోనే చెప్పుకోదగిన కేడర్ ఉంది. గత ఎన్నికల్లో ఈ రాష్ట్రంలో ఏకంగా నాలుగు పార్లమెంటు స్థానాలను బిజెపి గెలుచుకోగలిగింది. ఆ తర్వాత గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో, హుజురాబాద్, దుబ్బాక ఉప ఎన్నికల్లోనూ సత్తా చాటింది. ఇటీవలి అసెంబ్లీ ఎన్నికల్లోనూ 8 స్థానాల్లో విజయం సాధించింది. ఇటీవలి ఎన్నికల్లో భారత రాష్ట్ర సమితి ఓడిపోవడం, కాంగ్రెస్ కు కూడా భారీగా స్థానాలు రాకపోవడంతో..ఈ పరిస్థితులను అనుకూలంగా మార్చుకోవాలని భారతీయ జనతా పార్టీ భావిస్తోంది. ఇటీవల రాష్ట్రంలో అమిత్ షా పర్యటించినప్పుడు పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. కచ్చితంగా 10 సీట్లు గెలవాలని స్పష్టం చేశారు. ఆయన సమావేశం కొద్ది రోజులకే తెలంగాణ రాష్ట్రం పై ఫోకస్ మరింత పెట్టారు. కీలకమైన నిర్ణయం తీసుకున్నారు. దక్షిణ భారత దేశంలో భారతీయ జనతా పార్టీకి కీలకంగా ఉన్న తెలంగాణ రాష్ట్రానికి అమిత్ షా కొత్త ప్రధాన కార్యదర్శిని నియమించారు. రాజస్థాన్ లో ఇటీవల జరిగిన ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ విషయంలో కీలక పాత్ర పోషించిన చంద్రశేఖర్ ను ప్రధాన కార్యదర్శిగా తెలంగాణ రాష్ట్రానికి కేటాయించారు.. ఇటీవల రాజస్థాన్ రాష్ట్రంలో జరిగిన ఎన్నికల్లో ఆ పార్టీ నాయకులను ఒక్క తాటి పైకి తేవడంలో చంద్రశేఖర్ విజయం సాధించారు. ముఖ్యంగా వసుంధర రాజే వర్గాన్ని సముదాయించడంలో కీలక పాత్ర పోషించారు. రాష్ట్రీయ స్వయంసేవక్ లో చాలా సంవత్సరాలు పనిచేయడంతో చంద్రశేఖర్ కు రాజస్థాన్ లో మంచి పేరు ఉంది. రాజస్థాన్ ఎన్నికల్లో పోషించిన పాత్రనే తెలంగాణ రాష్ట్రంలోనూ పోషించాలని చంద్రశేఖర్ కు అమిత్ షా ఇటీవల సూచించారు. రాష్ట్రంలో పార్టీకి సంబంధించి బలాలు, బలహీనతలను కూడా వివరించారు. రాజస్థాన్ రాష్ట్రంలో ఇటీవల అసెంబ్లీ ఎన్నికల్లో ఎటువంటి ఫలితాలు అయితే వచ్చాయో? అటువంటి ఫలితాలనే పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలోనూ సాధించాలని చంద్రశేఖర్ కు లక్ష్యంగా పెట్టారు.. పైగా ఇటీవల నిర్వహించిన సమావేశంలో తెలంగాణ రాష్ట్రంలో పది పార్లమెంటు స్థానాలు గెలవాలని అమిత్ షా పార్టీ నాయకులకు ఉద్బోధించారు. ఈసారి గెలిచి హ్యాట్రిక్ సాధించాలనే పట్టుదలతో బిజెపి నాయకత్వం ఉంది. ముచ్చటగా మూడోసారి కూడా తానే ప్రధానమంత్రి అవుతానని నరేంద్ర మోడీ పలు సమావేశాల్లో చెబుతున్నారు. ఆ భారాన్ని మొత్తం గత ఎన్నికల్లో మాదిరే అమిత్ షా పై వేశారు. అందుకు తగ్గట్టుగానే అమిత్ షా కూడా అడుగులు వేస్తున్నారు.. ఇటీవల ఐదు రాష్ట్రాల ఎన్నికల ఫలితాల్లో ఏకంగా మూడు రాష్ట్రాలలో ప్రభుత్వాలను ఏర్పాటు చేసింది.. రాజస్థాన్, మధ్యప్రదేశ్, ఛత్తీస్ గడ్ రాష్ట్రాలలో తిరుగులేని మెజారిటీతో ప్రభుత్వాలను ఏర్పాటు చేసింది. అయితే ఆ మధ్య తెలంగాణలోనూ ఇటువంటి పరిస్థితుల్లో ఉన్నప్పటికీ అధిష్టానం చేజేతులా నాశనం చేసుకుందనే ఆరోపణలు ఉన్నాయి. మరి ఈ నేపథ్యంలో పార్లమెంటు ఎన్నికల్లో పది స్థానాలు సాధించగలుగుతుందా? తెలంగాణ రాష్ట్రంలో జోరు మీద ఉన్న కాంగ్రెస్ పార్టీని నిలువరించగలుగుతుందా? చంద్రశేఖర్ రాజస్థాన్ రాష్ట్రంలో మాదిరిగా మ్యాజిక్ ప్రదర్శించగలుగుతారా? ఈ ప్రశ్నలకు కాలమే సమాధానం చెబుతుందని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. గ్రూపులుగా విడిపోయిన బిజెపి నాయకులను కలిపి.. ఎన్నికలకు సమాయత్తం చేసిన దానినిబట్టే బిజెపికి పార్లమెంటు ఎన్నికల్లో విజయావకాశాలు ఆధారపడి ఉంటాయని వారు అంటున్నారు..

## రీ ఎపాయింట్ మెంట్ పై సర్వే

హైదరాబాద్, జనవరి 17,:ప్రజాపాలన ప్రతినిధి:తెలంగాణ ప్రభుత్వంలో వివిధ శాఖల్లో ఉన్నత అధికారుల నుంచి వేర్వేరు స్థాయిల్లో పని చేస్తున్న ఉద్యోగులకు టెన్షన్ పట్టుకుంది. అందుకు ప్రభుత్వం తీసుకున్న తాజా నిర్ణయం కారణం. వారంతా ప్రభుత్వ కొలువులో రిటైర్డ్ అయి తిరిగి పదవుల్లో కొనసాగుతున్న వారు. రాష్ట్రంలో వివిధ డిపార్ట్మెంట్లలో ఇప్పటికీ పనిచేస్తున్న రిటైర్డ్ ఉద్యోగుల వివరాలపై ప్రభుత్వం దృష్టి పెట్టింది. గత ప్రభుత్వ హయాంలో రీఅపాయింట్ అయి ఇంకా కాంట్రాక్టు/ఔట్ సోర్సింగ్ ప్రాతిపదికన పనిచేస్తున్నవారి లెక్కలు తీయడం మొదలు పెట్టింది. ఇందుకోసం అన్ని డిపార్ట్మెంట్లు, విభాగాలు, కార్పొరేషన్లు, ఏజెన్సీలకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి జారీ చేసిన సర్క్యులర్ లో పేర్కొన్నారు. ఇందుకు అవస రమైన నిర్దిష్ట ఫార్మాటు కూడా జతచేశారు. కొత్త ప్రభుత్వం ఏర్పడిన తర్వాత జరిగిన రీ- అపాయింట్ వివరాలను కూడా సమర్పించాలని సూచించారు. గత ప్రభుత్వంలో చాలా డిపార్ట్మెంట్లలో రిటైర్డ్ ఉద్యోగులు రీఅపాయింట్ మెంట్ కొనసాగుతున్నారని ఎన్నికల ప్రచారం సమయంలో కాంగ్రెస్ ఆరోపించింది. ఇలాంటివారందరినీ అధికారంలోకి వచ్చిన తర్వాత విధుల నుంచి తొలగిస్తామని చెప్పింది. ప్రభుత్వం ఏర్పడి దాదాపు ఒక టిన్నర నెల రోజులు అవుతున్న సందర్భంగా వివరాలు సేకరించడంపై దృష్టి పెట్టింది. త్వరలో వీరి ఏరివేత కోసమే ఈ వివరాలను ప్రభుత్వం తెప్పించుకుంటున్నదనే చర్చ సచివాల యంలో మొదలైంది. ప్రభుత్వ ఉద్యోగిగా రిటైర్ అయిన తర్వాత కూడా రీఅపాయింట్మెంట్ అయిన సిబ్బందికి సంబంధించిన పలు వివరాలను నిర్దిష్ట ఫార్మాట్లో తెప్పించుకుంటున్నది. ఆ ప్రకారం పదవీ విరమణ పొందినా ఇంకా సర్వీసులో ఏదో ఒక పేరుతో కొనసాగుతున్నవారిని గుర్తించే ప్రాసెస్ ను మొదలుపెట్టింది.

# రాముడిని వదలని సైబర్ నేరగాళ్లు...



లక్నో, జనవరి 17,:ప్రజాపాలన ప్రతినిధి: అయోధ్య రామమందిర ప్రారంభోత్సవానికి కేవలం మరో 5 రోజులు మాత్రమే మిగిలి ఉంది. ఈ అద్భుత వేడుక కోసం ప్రపంచం మొత్తం ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తోంది. శ్రీరాముడి దర్శనం కోసం కోట్లాది మంది భక్తులు ఎదురుచూస్తున్నారు. అదే అవకాశంగా భక్తుల ఉత్సుకతను కొందరు సైబర్ నేరగాళ్ల మోసాలకు పాల్పడుతున్నారు. రాముడి పేరుతో మోసం చేస్తున్నారు. రాముడి వీఐపీ దర్శనం, విరాళాలు, ప్రసాదాల పేరుతో ప్రజల జేబులు గుల్ల చేస్తున్నారు. వాట్సాప్, సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌ల ద్వారా భక్తులను ట్రాప్ చేయడానికి ప్రయత్నిస్తున్నారు. రామాలయానికి విరాళాల సేకరణ పేరుతో వసూళ్లకు పాల్పడుతున్నారు. ఆలయం పేరుతో విరాళాలు సేకరించేందుకు క్యూఆర్ కోడ్‌లను పంపుతున్నారు. క్యూర్ కోడ్‌తో విరాళం శ్రీరామ జన్మభూమి తీర్థం ట్రస్ట్‌కు వెళ్తుందని నమ్మించి భక్తుల ఖాతాలను ఖాళీ చేస్తున్నారు. తెలియని, కొత్త మొబైల్ నంబర్‌ల నుంచి భక్తులకు అయోధ్య రామ మందిరం వీఐపీ దర్శనం పేరుతో ప్రత్యేకంగా మెస్సేజులు పంపుతున్నారు. అయోధ్య శ్రీరాముడిని ప్రత్యేకంగా వీఐపీ దర్శనం చేసుకోవాలనుకుంటే కింద ఇచ్చిన లింక్‌పై క్లిక్ చేయాలంటూ సూచి స్తున్నారు. దానిని క్లిక్ చేయడం చేస్తే ఫోన్ లోని డేటా చోరీ చేసే ప్రత్యేకమైన యాప్ మొబైల్‌లో ఇన్‌స్టాల్ అవుతుంది. దీంతో సైబర్ నేరగాళు ప్రజల బ్యాంకు అకౌంట్లను ఖాళీ చేస్తున్నారు. అలాగే రామ్ జన్మభూమి గ్రా సంపర్క్ అభియాన్ యాప్‌ను ఇన్‌స్టాల్ చేసుకుంటే ఉచితంగా రాముని వీఐపీ దర్శనం చేసుకోవచ్చంటూ నమ్మిస్తున్నారు. వారు చెప్పిన మాటలు నమ్మితే అంతే సంగతులు. ఫోన్‌లో మాల్‌వేర్ ఇన్ స్టాల్ అయ్యి ఫోన్ సైబర్ నేరగాళ్ల ఆధీనంలోకి వెళ్లిపోతుంది. అంతే సెకన్లలో మీ ఖాతాలు ఖాళీ అవుతాయి. అలాగే మూడో రకం స్కాం వెలుగులోకి వచ్చింది. 'అభినందనలు, మీరు అదృష్టవంతులు, జనవరి 22న రామ మందిరంలో మీకు మీకు వీఐపీ దర్శనం కల్పించడబడింది' అంటూ మెస్సేజ్ వస్తోంది. ఇలాంటి మెసేజ్‌లపై స్పందించ వద్దని పోలీసులు హెచ్చరిస్తున్నారు. అయోధ్య రాముడి దర్శనం, ప్రసాదం గురించి మరో మోసం వెలుగులోకి వచ్చింది. ఖాదీ ఆర్గానిక్ పేరుతో ఓ వెబ్‌సైట్ భక్తుల ఇళ్లకు తొలిరోజు పూజ ప్రసాదాన్ని అందజేస్తామని చెబుతోంది. ప్రసాదం కోసం ఎటువంటి రుసు ము చెల్లించాల్సిన అవసరం లేదని కేవలం డెలివరీ ఛార్జీ రూ.51 చెల్లించాలని సూచిస్తోంది. అయితే వెబ్‌సైట్‌లో రామ మందిరంలోని ప్రసాదానికి, దానికి ఎలాంటి సంబంధం లేదని అక్కడ స్పష్టంగా రాసి ఉంది. ఈ వెబ్‌సైట్‌పై ఖాదీ విలేజ్ ఇండస్ట్రీస్ కమిషన్ (కేవీఐసీ) కేసు నమోదు చేసింది. కేవీఐసీ చైర్మన్ మనోజ్ కుమార్ ఈ వెబ్‌సైట్ గురించి స్పందిస్తూ.. ఈ వెబ్‌సైట్ పూర్తిగా నకిలీదని కేవీఐసీతో ఎటువంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. రామ మందిరం పేరుతో జరుగు తున్న ఈ మోసాలపై విశ్వహిందూ పరిషత్ జాతీయ అధికార ప్రతినిధి వినోద్ బన్సాల్ ప్రజలను హెచ్చరించారు. మోసాలకు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఆలయం పేరుతో జరుగుతున్న మోసానికి సంబంధించిన చిత్రాలను గత డిసెంబర్ 31 సోషల్ మీడియా వేదికగా పంచుకున్నాడు శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్రం పేరుతో కొందరు వ్యక్తులు నకిలీ ఐడీ తయారు చేసి మోసం చేసేందుకు ప్రయత్నిస్తున్నారని వివరించారు. విరాళాలు సేకరించడానికి శ్రీరామ తీర్థం ఎవరికీ అధికారం ఇవ్వలే దన్నారు. ఎవరైనా రామ మందిరం కోసం విరాళం ఇవ్వాల నుకుంటే, అయోధ్య రామ మందిర నిర్మాణ పనులను పర్యవేక్షిస్తున్న శ్రీరామ జన్మభూమి తీర్థం ట్రస్ట్ అధికారిక ఖాతాకు విరాళం ఇవ్వవచ్చు. డిసెంబర్ వరకు ఆలయ ఖాతాలో రూ.3,200 కోట్లకు పైగా విరా ళాలు వచ్చినట్లు ట్రస్ట్ తెలిపింది. ట్రస్ట్‌లో అందుబాటులో ఉన్న సమా చారంలో, రామ మందిరానికి ఆధ్యాత్మిక గురువు, కథకుడు మొరార్జీ బాపు అత్యధిక విరాళం అందించారని చెప్పారు. రామా లయానికి రూ.11.30 కోట్లు విరాళంగా ఇచ్చారు.

## టిఎంసి ఎంపి మహువా మొయిత్రాకు మూడోసారి నోటీసులు

న్యూఢిల్లీ : బహిష్కరణ వేటుకు గురైన తృణమూల్ కాంగ్రెస్ (టిఎంసి) ఎంపీ మహువా మొయిత్రాకు మరో షాక్ తగిలింది. ప్రభుత్వం కేటాయించిన బంగ్లాను ఖాళీ చేయాలని ఆమెకు బుధవారం డైరెక్టరేట్ ఆఫ్ ఎస్టేట్ (డివోఈ) మూడోసారి నోటీసులిచ్చింది. లోక్‌సభలో ప్రశ్నలు అడిగినందుకు డబ్బులు తీసుకున్నారనే ఆరోపణల మేరకు మహువాపై డిసెంబర్ 8వ తేదీన బహిష్కరణ వేటు పడింది. దీంతో ఆమెకు కేటాయించిన అధికారిక బంగ్లా సైతం రద్దైంది. వెంటనే జనవరి 7వ తేదీలోపు అధికారిక నివాసాన్ని ఖాళీ చేయాలంటూ ఆమెకు నోటీసు కూడా వెళ్లింది. ఈ విషయంపై ఆమె ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించింది. అయితే ఆమెకు అక్కడా ఎదురుదెబ్బ తగిలింది. ఈ విషయంలో తాము జోక్యం చేసుకోలేమని కోర్టు స్పష్టం చేసింది. జనవరి 7వ తేదీతో గడువు ముగియడంతో.. బంగ్లాలో ఎందుకు కొనసాగనివ్వాలో చెప్పాలంటూ.. మహువాకు డీవోఈ జనవరి 8వ తేదీన డివోఈ మరోసారి నోటీసులు పంపింది. ఈసారి కూడా మహువా నుంచి సమాధానం లేకపోవడంతో.. జనవరి 11వ తేదీ మరోసారి డివోఈ మరోసారి నోటీసులు పంపింది. దీంతో ఆమె డివోఈ ముందు హాజరై వివరణ ఇచ్చారు. అయితే ఆమె వివరణ సంతృప్తికరంగా లేకపోవడంతో బుధవారంనాడు డివోఈ తక్షణమే బంగ్లా ఖాళీ చేయాలని మరోసారి ఆమెకు నోటీసులు పంపింది. ఈసారి బంగ్లాను ఖాళీ చేయించేందుకు అధికారుల బృందాన్ని రంగంలోకి దింపనున్నట్లు కేంద్ర గృహనిర్మాణ శాఖ వర్గాలు చెబుతున్నాయి.



# ఫొటో ఓటరు జాబితా రూపకల్పన కై ప్రత్యేక శిబిరాలు

**జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ .**



ప్రజాపాలన, ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లా బ్యూరో, జనవరి 17:స్పష్టమైన ఫొటో ఓటరు జాబితా రూపకల్పనలో భాగంగా నూతన ఓటరు నమోదు, ఓటరు జాబితాలో సవరణలు, మార్పులు, తొలగింపుల కొరకు భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లాలో ఈ నెల 20, 21 తేదీలలో ప్రత్యేక ఓటరు నమోదు, సవరణ శిబిరాలు నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఫిబ్రవరి 8, వరకు నిర్వహించనున్న ఫొటో ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమం–2024ను సమర్ధవంతంగా నిర్వహించడం జరుగుతుందని, 18 సం.ఎలు వయస్సు నిండేందుకు జనవరి 1, 2024ను అర్హత తేదీగా నిర్ధారించడం జరిగిందని తెలిపారు.ఈ నెల 20, 21 తేదీలలో ప్రత్యేక శిబిరాలు నిర్వహించడం జరుగుతుందని, ఫిబ్రవరి 2, 2024న అభ్యంతరాలను, ఫిర్యాదులను పరిష్కరించి, 6వ తేదీన పారామీటర్లు పరిశీలించి తుది జాబితా ప్రచురణ కొరకు ఎన్నికల సంఘం అనుమతి 8వ తేదీన తుది జాబితా ప్రచురణకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. నూతన ఓటరు నమోదు, సవరణలు, తొలగింపుల కొరకు దరఖాస్తు చేసుకునేందుకు అవసరమైన 6, 7, 8 దరఖాస్తు ఫారములు బూత్ స్థాయి అధికారుల వద్ద అందుబాటులో ఉంటాయని తెలిపారు.

# అజ్మీర్ దర్గా లో మొక్కులు చెల్లించుకున్న ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్



కుత్బుల్లాపూర్, జనవరి 17, ( ప్రజాపాలన ) : ఇటీవల జరిగిన శాసన సభ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ బుధవారం అజ్మీర్ దర్గాలో మొక్కులు చెల్లించుకున్నారు. వద్ద సూరారం డివిజన్ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, సీపీడబ్ల్యుఎ రాష్ట్ర అద్యక్షులు డాక్టర్ హుస్సేన్ అధ్వర్యంలో నియోజకవర్గానికి చెందిన పలువురు ముస్లిం సోదరులు ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ ను కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అజ్మీర్ దర్గా లో చాధర్ ను సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులు అబ్దుల్ ఖాదీర్, సయ్యద్ రషీద్, అమీర్ ఖాన్, మొహమ్మద్ యూసుఫ్, ఎండీ. సిద్దిక్, హజ్రత్ అలీ, ఫెరోజ్, ఇబ్రహీం, ఇమ్రాన్ బెగ్, మూసా ఖాన్, మన్నన్, మంజూర్ అలీ, అల్లావుద్దీన్, హాసిం తదితరులు పాల్గొన్నారు.

# మేడారం మొక్కులు.. క్యూ కట్టిన భక్తులు..



హైదరాబాద్, : మేడారం జాతరకు నెలరోజుల ముందే వనదేవతల దర్శనానికి భక్తులు బారులు తీరారు. సంక్రాంతి సెలవులు తోడవటంతో రద్దీ పెరిగింది. రెండు రోజుల్లోనే లక్షమందికిపైగా భక్తులు సమ్మక్క సారలమ్మ దర్శనం చేసుకున్నారు. ఈ ఏడాది ఫిబ్రవరి 21 నుంచి 28 వరకు జరగనున్న మేడారం మహాజాతరకు అధికారులు రంగం సిద్ధం చేస్తున్నారు. మేడారం జనసాగరంగా మారుతోంది. మహాజాతరకు ఇంకా నెలకు పైగానే సమయం ఉన్నా అధిక సంఖ్యలో భక్తులు తరలివస్తున్నారు. వనదేవతలను దర్శించి మొక్కులు చెల్లించుకుంటున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఈ నెలాఖరుకల్లా పనులు పూర్తి చేస్తామని అధికారులు చెబుతున్నా అప్పటికల్లా పూర్తవుతాయా? లేదా ? అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఈ నేపథ్యంలోనే మేడారం పనులపై మంత్రులు సీతక్క, కొండా సురేఖలు మంగళవారం సమీక్ష నిర్వహించనున్నారు. మేడారం మహాజాతరకు సమయం దగ్గరపడుతోంది. ఫిబ్రవరి 21 నుంచి నాలుగు రోజుల పాటు జాతర అంగరంగ వైభవంగా జరగనుంది. అయితే నెల రోజుల ముందు నుంచే భక్తుల సందడి మొదలైంది. రాష్ట్రం నలుమూలల నుంచి వస్తున్న భక్తజనంతో మేడారం పరిసరాలు కిటకిటలాడుతున్నాయి.

సంక్రాంతి సెలవులు తోడవటంతో రద్దీ పెరిగింది. రెండు రోజుల్లోనే లక్షమందికిపైగా భక్తులు సమ్మక్క, సారక్కల దర్శనాలు చేసుకున్నారు. చాలామంది ప్రైవేటు వాహనాల్లో మేడారం బాటపడుతున్నారు. ట్రాక్టర్లలోనూ వచ్చి వనదేవతలను దర్శించుకుంటున్నారు. జంపన్నవాగులో పుణ్య స్నానాలాచరించి గద్దెల వద్దకు పయనమౌతున్నారు. పసుపు, కుంకమలు, గాజులు, చీరా సారె సమర్పిస్తున్నారు. బంగారాన్ని కానుకగా సమర్పించి మొక్కులు చెల్లించుకుంటున్నారు. మేడారం జాతరకు నెల రోజులే సమయం ఉండటంతో అందుకు సంబంధించిన ఏర్పాట్లు పూర్తవుతాయా లేదా? అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి.

జాతర పనుల కోసం రాష్ట్ర ప్రభుత్వం 75 కోట్ల రూపాయలు కేటాయించినా నిధుల విడుదల ఈసారి ఆలస్యం అయ్యింది. దీంతో పనులూ ఆలస్యం అయ్యాయి. కొన్ని పనులు వేగంగా జరుగుతుంటే మరికొన్ని ఇంకా ప్రారంభం కాలేదు. విద్యుత్ శాఖ, ఆర్టీసీ ఆధ్వర్యంలో పనులు కొంత వేగంగానే జరుగుతున్నట్లు తెలుస్తోంది. ప్రధానంగా భక్తులకు తాగనీరు అందించే పనులు పూర్తికాలేదు. 50 మినీ ట్యాంకులు, బ్యాటరీ ఆపరేటెడ్ ట్యాపులు ఏర్పాటు చేయాల్సి ఉంది. పైపులైన్ కనెక్షన్లు సహా మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టాల్సి ఉంది.

జంపన్నవాగు వద్ద స్నానఘట్టాల మరమ్మతు చేయలేదు. జంపన్నవాగులో ఇసుకను చదును చేయడం, ఇంటెక్ వెల్‌లో పూడికతీత పనులు కొనసాగుతున్నాయి. క్యూలైన్ల మరమ్మత్తు పనులు టెండర్ దశలోనే ఉన్నాయి. సకాలంలో అన్ని పనులు పూర్తికాకపోతే వనదేవతల దర్శనానికి రానున్న దాదాపు కోటి మందికిపైగా భక్తులు పనులు ఇబ్బందులు పడాల్సి వస్తుంది. దీంతో గడువులోగా పనులు పూర్తి చేయాలని భక్తులు కోరుతున్నారు. ఈ క్రమంలోనే మేడారం జాతర పనులపై గురువారం మంత్రులు సీతక్క, కొండా సురేఖ సమీక్ష నిర్వహించి అధికారులకు సూచనలు చేయనున్నారు.

# 45 రోజుల పాటు రాకపోకలు బంద్



మహబూబ్ నగర్, జనవరి 17,: నారాయణపేట జిల్లా కృష్ణ మండలం రాష్ట్ర సరిహద్దులో కృష్ణా నది పై నిర్మించిన కృష్ణ బ్రిడ్జిపై నుంచి రాకపోకలను అధికారులు నిలిపివేయనున్నారు. కృష్ణ బ్రిడ్జిపై వెళుతున్న జాతీయ రహదారి–167 మరమ్మత్తులు చేసేందుకు అధికారులు నిర్ణయం తీసుకున్నారు. ఉదయం 5 గంటల నుండి 45రోజుల పాటు వాహనాల రాకపోకలు నిలిపివేస్తున్నట్లు రాయచూర్ కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. కర్ణాటక లోని రాయచూరు నుంచి తెలంగాణలోని హైదరాబాద్‌కు రాకపోకలు సాగించే వాహనాదారులు ఆంక్షలను గమనించాలని కోరారు.ఇక కృష్ణ వంతెనను కర్ణాటక ప్రభుత్వం మరమ్మత్తులు చేస్తున్న నేపథ్యంలో ఔఊ–167 రహదారిపై వెళ్లే వాహనాదాల కోసం తెలంగాణ పోలీసులు ప్రత్యామ్నాయ మార్గాలపై ఫోకస్ పెట్టారు. రాయచూర్ కి వెళ్ళే వారు మరికల్ సబ్ స్టేషన్ నుండి చిత్తనూరు, అమరచింత జూరాల డ్యాం, గద్వాల్ మీదుగా కేటీ దొడ్డి రాయచూర్ కు డైవర్షన్ చేశారు. కృష్ణా, మక్తల్, మరికల్ పోలీస్ స్టేషన్ పరిధిలో వాహనదారులకు అవగాహన నిమిత్తం ఫ్లెక్సీలను ఏర్పాటు చేయనున్నారు.నిజాం నవాబుల పరిపాలన సమయంలో కృష్ణా నదిపై కర్ణాటక ? తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ప్రయాణ సౌకర్యం మెరుగుపరిచేందుకు బ్రిడ్జి నిర్మాణం చేపట్టారు. 1933లో ప్రారంభమై 1943 మధ్యకాలంలో ఈ బ్రిడ్జి నిర్మాణం పూర్తయింది. ఈ బ్రిడ్జి నిర్మాణానికి నాటి నిజాం నవాబులు రూ. 13,28,500 వెచ్చించారు. కృష్ణా నదిపై 2,488 ఫీట్ల పొడవుతో 20 ఫీట్ల వెడల్పుతో 62 ఫీట్ల ఎత్తులో ఈ బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేశారు. ఈ బ్రిడ్జి నిర్మాణానికి మహమ్మద్ హమీద్ మీర్జా చీఫ్ ఇంజనీర్ గా యూసుఫ్, ఫరహతుల్ల ఇంజనీర్లుగా వ్యవ హరించారు.దశాబ్దాల చరిత్ర కలిగిన కృష్ణా బ్రిడ్జికి 2016లో కర్ణాటక ప్రభుత్వం మరమ్మతులు చేసింది. బ్రిడ్జిపై ధ్వంసమైన రోడ్డు స్థానంలో కొత్తగా సిసి రోడ్డు వేశారు. అయితే సీసీ రోడ్డుతో ప్రయాణికులు ఉపయోగం లేకుండా పోయింది.. వేసిన సిసి రోడ్డు బేరింగ్లు ఎక్కడికక్కడే లేచిపోవడం వాటి మూలంగా ప్రతిరోజు రాత్రి వేళలో ద్విచక్ర వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. అడుగడుగునా గుంతలు ఉండడంతో ప్రతినిత్యం వాహనాలు ఎక్కడో ఒకచోట ఈ బ్రిడ్జిపై ప్రమాదాలకు కారణమవుతున్నాయి. బ్రిడ్జిపై గుంతలో వాహనాలు ఇరుక్కుంటే మిగిలిన వాహనాలు ఎక్కడికక్కడ నిలిచిపోయి కిలోమీటర్ పొడవున ట్రాఫిక్ జామ్ ఏర్పడుతోంది. దీంతో అటు కర్ణాటక పోలీసులు ఇటు తెలంగాణ పోలీసులు ట్రాఫిక్ క్లియర్ చేసేందుకు నిత్యం తలనొప్పిగా మారుతోంది. సమస్య తీరుపై అధికారులు విన్నవించడంతో స్పందించిన అధికారులు గతేడాది ఫిబ్రవరిలో మరో మారు మరమ్మతులు చేయించారు. అయినా మళ్లీ అదే పరిస్థితి ఏర్పడిందిపాత రోడ్డు ఉన్నప్పుడే బాగుండేదని కొత్తగా సీసీ రోడ్డు వేసినప్పటి నుంచి ఈ సమస్య ఎక్కువైందని ప్రయాణికులు వాపోతున్నారు. ఇప్పుడు ఏకంగా 45 రోజులు బ్రిడ్జిపై వాహనాలు నిలిపి వేసి మళ్లీ మొదటిలాగే మరమ్మతులు చేయడంతో ఎలాంటి ప్రయోజనం ఉండదని చెబుతున్నారు. ఇప్పటికైనా కాంట్రాక్టులు నాణ్యతగా రోడ్డు మరమ్మత్తుల చేయాలని కోరుతున్నారు. రాయచూర్ ? హైదరాబాద్ మధ్య రాకపోకలు పెరగడంతో ఈ మార్గంలో వాహనాల రద్దీ సైతం పెరిగింది. బ్రిడ్జీ వెడల్పు కేవలం 20 ఫీట్లు వెడల్పు మాత్రమే ఉండడంతో భారీ వాహనాల రాకపో కలకు తీవ్ర ఇబ్బందులు ఎదురబ వుతున్నాయి. ప్రస్తుతం ఉన్న బ్రిడ్జీకి మరమ్మత్తులతో పాటు మంజూరైన నూతన బ్రిడ్జీ నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరు తున్నారు.

# జాతీయ ప్రకృతి విజ్ఞాన చికిత్స సదస్సును జయప్రదం చేయండి : డాక్టర్ గున్న రాజేందర్ రెడ్డి



హైదరాబాద్(ప్రజాపాలన ప్రతినిధి): ఆహరమే ఔషదం, ప్రకృతే వైద్యం అన్న సత్సంకల్పంతో ఒక రూపాయి ఖర్చు లేకుండా ప్రజలకు అందించే వైద్యమే ప్రకృతి వైద్యమని,ఈ విజ్ఞానాన్ని అందరికి అందించాలనే ఆశయం తో సిద్దార్థ యోగ విద్యాలయం, గాంధీ గ్లోబల్ హాస్పిటల్ 24 వ వార్షికోత్సవ సందర్భంగా 21 న జాతీయ ప్రకృతి విజ్ఞాన చికిత్స సదస్సు ను నిర్వహిస్తున్నారని గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ ఛైర్మెన్ డాక్టర్ గన్నా రాజేందర్ రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా కోరుతూ సోమాజిగూడ ప్రెస్ క్లబ్ యందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా మానవాళి ఆరోగ్యరీత్యా అత్యవసర క్లిష్ట పరిస్థితుల్లో ఉందని,మానవుడు తన సౌలభ్యం కోసం నూతన విజ్ఞానాలను ఆవిష్కరిస్తూ ఉన్నప్పటికీ అది మానవాళి ఆరోగ్యాన్ని సంరక్షించడం లో ప్రకృతికి ప్రత్యామ్నాయాన్ని కనుగొనలేక పోతున్నారన్నారు. వేల సంవత్సరాల క్రితమే గౌతమ బుద్దుడు, జీవకుడు ఈ విషయాలను తెలియజేశారన్నారు. అదేవిధంగా మహాత్మా గాంధీజీ 100ఏండ్ల క్రితమే ప్రకృతి చికిత్సావిధానాలు గురించి వివరించారు. గత 24సంవత్సరాలుగా ఖమ్మం జిల్లా నేలకొండపల్లి కేంద్రంగా ప్రకృతి వైద్యులు డాక్టర్ కె వై రామచంద్ర, డాక్టర్ ఎం జి పద్మ ఇంటింటికీ తిరిగి ప్రకృతి వైద్య చికిత్స అందిస్తూ మెళుకువలను ప్రజలకు పరిచయం చేస్తూ ప్రకృతే వైద్యుడు, ఆహారమే ఔషధము అని తెలియజేస్తున్నారని, గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ సుస్థిర విద్యా, వ్యవసాయం సమగ్ర గ్రామీణ అభివృద్ధి పర్యావరణ పరిరక్షణ కోసం కృషి చేస్తూ 2018 నుండి రామచంద్ర ప్రకృతి ఆశ్రమం ద్వారా ఎందరికో ఉచిత వైద్యాన్ని అందజేయడం జరిగిందన్నారు. అందులో భాగంగానే ఈనెల 21న జరిగే జాతీయ ప్రకృతి విజ్ఞాన చికిత్స సదస్సును జయప్రదం చేయాలని కోరుతూ గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ జాతీయ సదస్సులో వంద రకాల దేశవాళీ బియ్యం ప్రదర్శన, వందరకాల కూరగాయల దేశవాళి విత్తనాల ప్రదర్శన, మగ్గం చేనేత మట్టి కుండలు తయారీ ప్రదర్శనలు, సహజరంగులు, ఖాదీ చేనేత తాటి ఆకుల బొమ్మలు, ఔషద మొక్కలు, గానుగ నూనె సిరి ధాన్యాలు ఇతర ప్రదర్శనలు అమ్మకాలు మరియు ప్రముఖుల సందేశాలు, ప్రకృతి వైద్యం ద్వారా చికిత్స పొంది వ్యాధులు తగ్గిన వారి అనుభవాలను పంచు కోవడం జరుగుతుందని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ యానాలా ప్రభాకర్ రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు గాంధారి ప్రభాకర్, మహిళా కన్వీనర్ యానాళ రాధిక, సాహితీ కన్వీనర్ గిరిధర్ పొట్లపల్లి, పర్యావరణ విభాగం కన్వీనర్ టి సురేందర్, ప్రచార కార్యదర్శి కె సుభాష్ చంద్ర, గ్రామ నిర్మాతల విభాగం కన్వీనర్ గుండాల గోవర్ధన్, కో ఆర్డినేటర్ లు సాయితేజ, శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు రోడ్డు భద్రతా నిబంధనలు పాటించాలి

## జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్

ప్రజాపాలన, ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లా బ్యూరో, జనవరి 17 : వాహనదారులు, పాదచారులు ప్రతి ఒక్కరు రోడ్డు భద్రతా నియమ, నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. బుధవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ చాంబర్లో జిల్లా రవాణా శాఖ అధికారి లెక్కల కిష్టయ్యతో కలిసి 37వ జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలు–2024 బ్యానర్లు, గోడప్రతులు, స్టిక్కర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రోడ్డు భద్రతా నిబంధనలు పాటించడం ద్వారా సురక్షితమైన ప్రయాణం చేయవచ్చని, ప్రమాదాలకు గురయ్యే అవకాశం తక్కువగా ఉంటుందని తెలిపారు. ఈ నెల 15వ తేదీ నుండి ఫిబ్రవరి 14వ తేదీ వరకు జిల్లాలో రోడ్డు భద్రతా మాసోత్సవాలు నిర్వహించడం జరుగుతుందని, తద్వారా ప్రజలకు రోడ్డు భద్రతా నిబంధనలపై ప్రత్యేక కార్యక్రమాల ద్వారా అవగాహన కల్పించడం



జరుగుతుందని తెలిపారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, అనేక ప్రమాదాల నుండి రక్షిస్తుందని తెలిపారు. కారు నడిపే వారు, ప్రయాణించే వారు తప్పనిసరిగా సీట్ బెల్ట్ ధరించాలని, మొబైల్ మాట్లాడుతూ వాహనం నడుపరాదని, మద్యం సేవించి వాహనం నడుపరాదని తెలిపారు. ప్రయాణికులను గమ్యస్థానానికి చేరవేసే ఆటోలు, జీపులు ఇతర ప్రైవేట్ రవాణా వాహనాలు పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోరాదని తెలిపారు. వాహనదారులు రహదారులలో విధించిన వేగ పరిమితిని మించి అతివేగంగా ప్రయాణం చేయరాదని, తప్పనిసరిగా నిబంధనలను పాటిస్తూ సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన

## సంపాదకీయం

గురువారం 18, జనవరి 2024

# పెన్షన్ల గురించి

ప్రస్తుతం నయా ఉదారవాద వ్యవస్థ అధికోత్పత్తి సంక్షోభంలో తీవ్రంగా కూరుకుపోతున్న పరిస్థితుల్లో ప్రభుత్వ వ్యయాన్ని పెంచడం ద్వారా ఆ సంక్షోభాన్ని నివారించడానికి పూనుకోవచ్చు. అలా చేసినందువలన సామాన్య ప్రజలకు కాస్తంత గౌరవప్రదమైన జీవన పరిస్థితులను కల్పించినట్టూ ఔతుంది. కాని నయా ఉదారవాదం సంపన్నుల మీద పన్నులను పెంచడానికి ఒప్పుకోదు. అటు ద్రవ్య లోటును పెంచి ప్రభుత్వం ఖర్చు చేయడానికీ ఒప్పుకోదు. అందుచేత ఈ నయా ఉదారవాద చట్రంలో ఆర్థిక వ్యవస్థ కొనసాగుతున్నంత కాలమూ పెన్షన్ సమస్యకు పరిష్కారం లభించదు. సంక్షోభాన్ని, దాని భారాలను ఎదిరించి పోరాడే క్రమంలో నూతన వ్యవస్థను నిర్మించుకోవడమే పరిష్కారం. మనకిప్పుడు ఒక వింత దృశ్యం కనిపిస్తోంది. ప్రపంచం లోని ప్రధాన ఆర్థిక వ్యవస్థలలోకెల్లా మనది అతి వేగంగా అభివృద్ధి చెందుతున్న దేశంగా ప్రధానమంత్రి మొదలు ప్రభుత్వ అధికార ప్రతినిధులందరూ అదే పనిగా విసుగెత్తి పోయేలా ప్రచారం చేస్తూనే వున్నారు. త్వరలోనే అది 5 లక్షల కోట్ల డాలర్ల ఆర్థిక వ్యవస్థ కానుందని, జిడిపి వృద్ధి రేటులో చైనానే మించిపోతుందని గొప్పలు పోతున్నారు. అదే ప్రభుత్వ ప్రతినిధులు, నాయకులు పాత పెన్షన్ విధానం ప్రకారం ప్రభుత్వ ఉద్యోగులకు పెన్షన్ చెల్లించే విషయం వచ్చేసరికి ప్రభుత్వం దగ్గర నిధులు లేవని ప్రకటిస్తున్నారు. ఇక అసంఘటిత రంగంలో పని చేస్తూ, ఎటువంటి పెన్షన్ సదుపాయమూ లేని కోట్లాదిమంది కార్మికులకు సార్వత్రిక పెన్షన్ చెల్లించే సంగతి గురించి చెప్పేదేముంది? ప్రపంచంలోనే అతి వేగంగా అభివృద్ధి చెందుతున్న పెద్ద ఆర్థిక వ్యవస్థ తన దేశంలోని వృద్ధులకు పెన్షన్లు చెల్లించే పరిస్థితిలో లేదు. అంతే కాదు, తన దేశంలోని మాతృమూర్తులకు కడుపు నిండా తిండి పెట్టలేని స్థితిలో ఉంది. 15 నుండి 49 సంవత్సరాల మధ్య వయస్కులైన స్త్రీలలో 57 శాతం మంది రక్తహీనతతో బాధపడుతున్నారని జాతీయ కుటుంబ ఆరోగ్య, సంక్షేమ సర్వే వెల్లడించింది. ఇది 2019-20 నాటి సర్వే. ఇక ప్రపంచంలోనే అతి వేగంగా పెరుగుతున్న మన ఆర్థిక వ్యవస్థ ప్రపంచ ఆకలి సూచికలో 125 దేశాలకు గాను 111వ స్థానంలో ఉంది. అంటే తన ప్రజలకు పౌష్టికాహారాన్ని అందించలేని స్థితిలో ఉంది. కనీసం 2200 క్యాలరీల శక్తినిచ్చే ఆహారాన్ని రోజూ పొందలేకపోతే అలాంటివారు నిష్టదరిద్రంలో ఉన్నట్టేనని పాత ప్లానింగ్ కమిషన్ నిర్ధారించింది. ఆ విధంగా చూస్తే గ్రామీణ ప్రాంతాల్లో కనీసం 80 శాతం మంది నిష్టదరిద్రులు ఉన్నారు. 2017-18 జాతీయ శాంపిల్ సర్వేలో ఈ విషయం బైటపడింది. కొత్త పెన్షన్ స్కీములో పెన్షన్ కోసం ఉద్యోగుల జీతాల నుండి ప్రతీ నెలా మినహాయిస్తున్నారు. పాత పెన్షన్ విధానం అటువంటిది కాదు. ఆ విధానం ప్రకారం పెన్షన్ అనేది ఉద్యోగి హక్కు. దానిని చెల్లించే బాధ్యత యజమాని అయిన ప్రభుత్వానిదే. ఐతే ఆ పాత పెన్షన్ విధానాన్ని ఎందుకు అమలు చేయడం లేదని అడుగుతున్న వారందరికీ ప్రభుత్వ అధికార ప్రతినిధులు, మంత్రులు అందరూ చెప్తున్న సమాధానం ఒక్కటే. "ప్రభుత్వం దగ్గర అంత స్తోమత లేదు". పాత పెన్షన్ విధానంలో ఉద్యోగి రిటైర్ అయ్యేనాటికి అతనికి, లేదా ఆమెకు వచ్చే నెల జీతంలో బేసిక్ పే, కరువు భత్యం లెక్కించి, అందులో సగం పెన్షన్‌గా చెల్లించడం జరుగుతుంది. ఆ తర్వాత పెరిగే ధరలకు అనుగుణంగా ఆ పెన్షన్‌ను సవరిస్తారు. ధరల పెరుగుదల ప్రభావాన్ని పరిగణించి, నిజ పెన్షన్ విలువను అందుకు అనుగుణంగా లెక్కిస్తే ఆ పెన్షన్‌లో నిజానికి ఏ పెరుగుదలా లేనట్టే. ఇప్పుడు ఆర్థిక వ్యవస్థ 6-7 శాతం చొప్పున ప్రతీ ఏడూ పెరుగుతోంది. కాని పెన్షనర్ల సంఖ్య అంత వేగంగా పెరగడం లేదు. అంటే జిడిపిలో పెన్షన్ కోసం చెల్లించే మొత్తం శాతం (జిడిపికి పెన్షన్ మొత్తానికి మధ్య నిష్పత్తి) ఏటికేడూ పడిపోతోందన్నమాట. అలా పడిపోతున్నప్పుడు ఆ పెన్షన్ చెల్లించడం ప్రభుత్వానికి ఏళ్ళు గడుస్తున్న కొద్దీ తేలిక కావాలి. ప్రభుత్వం చెప్పే లెక్కల్ని బట్టే ఇది నిర్ధారణ అవుతోంది. కాని, ఇందుకు పూర్తి విరుద్ధంగా పాత పెన్షన్ విధానాన్ని అందరికీ వర్తింపజేయడం మోయలేని భారం అవుతుందని ఎందుకు ప్రభుత్వ ప్రతినిధులు చెప్తున్నారు? అంటే జిడిపి వృద్ధి వేగంగా ఉన్నకాలంలో ప్రభుత్వ ఆర్థిక పరిస్థితి బలహీనపడుతున్నట్టు అనుకోవాలి. ఏ విధంగా చూసినా, అలా అనుకోలేము. అసలు కారణం ఏమంటే, ఈ ప్రభుత్వం జిడిపిలో మరింత ఎక్కువ వాటా పెట్టుబడిదారులకు దక్కేలా చేయాలని భావిస్తోంది. అలా చేయడాన్ని సమర్ధించుకోడానికి ఈ ప్రభుత్వం దగ్గర ఒక వాదన ఉండనే వుంది. పెట్టుబడిదారులకు ఎంత ఎక్కువ వాటా దక్కితే అంత ఎక్కువగా వాళ్ళు పెట్టుబడులు పెట్టి జిడిపి మరింత ఎక్కువగా వృద్ధి చెందడానికి తోడ్పడతారు అన్నదే ఆ వాదన. ఈ వాదన ఏ మాత్రమూ సమర్ధనీయం కాదు. పెట్టుబడిదారులకు ఎక్కువ ధనాన్ని ఇస్తే వాళ్ళు ఎక్కువ పెట్టుబడులు పెడతారు అనే వాదన ఎంత పసలేనిదో దాదాపు ఒక శతాబ్దం క్రితమే బూర్జువా ఆర్థిక శాస్త్రవేత్త అయిన కీన్స్, పోలిష్ ఆర్థికవేత్త, మార్క్సిస్టు అయిన మైకేల్ కాలెక్కీ నిరూపించారు. పెట్టుబడిదారీ ఆర్థిక వ్యవస్థలో సప్లైకి తగిన స్థాయిలో డిమాండ్ లేని పరిస్థితే సాధారణంగా కొనసాగుతూ వుంటుంది. అటువంటి వ్యవస్థలో ఉత్పత్తి, పెట్టుబడి, వృద్ధి పెరగాలంటే దానికి ముందు పెరగవలసినది మొత్తం డిమాండ్. అంతే కాని, పెట్టుబడిదారులకు ధనాన్ని ఎక్కువ ధారపోస్తే దానివలన ప్రయోజనం ఉండదు. ఈ సంగతి మోడీ ప్రభుత్వానికి కూడా తెలుసు. కాని, పాత పెన్షన్ విధానాన్ని అముల చేయడానికి తిరస్కరిస్తోంది. దానిని బట్టి ఈ ప్రభుత్వం పెట్టుబడిదారుల పక్షాన వ్యవహరిస్తున్న ప్రభుత్వం అని స్పష్టం అవుతోంది. ప్రభుత్వం జిడిపి వృద్ధి రేటు పెరుగుదల పట్ల ప్రదర్శిస్తున్న ఈ వ్యామోహం, ఆ వృద్ధిరేటు గురించి ప్రచారం చేసుకుంటున్న తీరు అర్ధరహితం. ఇటువంటి ధోరణినే గతంలో కొందరు మహారాజులు ప్రదర్శించారు. ప్రజలకి ఉపాధి లేకుండా చేసి, వాళ్ళు అడుక్కు తినే పరిస్థితిలో ఉన్నప్పుడు బలవంతంగా వాళ్ళతో చాకిరీ చేయించి పెద్ద పెద్ద కోటలను, రాజ హర్మ్యాలను నిర్మించారు. తమ పాలనలో ఎంతో అభివృద్ధి జరిగిందంటూ గొప్పలు పోయేవారు. అందుకు తార్కాణంగా ఆ కోటలను, భవంతులను చూపించేవారు. ఈ క్రమంలో ప్రజల పట్ల తమ ప్రవర్తన ఎంత అమానవీయంగా ఉన్నా అది వాళ్ళకేమీ పట్టేదే కాదు. బహుశా అడుక్కు తినే స్థితిలో ప్రజలు ఉండడం గర్వకారణంగా వాళ్ళు పరిగణించి వుండాలి. అదే మాదిరిగా ఇప్పుడు కూడా కోట్లాదిమంది వృద్ధులు అత్యంత దయనీయ స్థితిలో జీవించేటందుకు నెట్టబడుతున్నారు.


**సామాజిక దృక్పథంతో మీరు రాసే రచనలు**
**editor. prajapalana@gmail.com**
**మెయిల్ కు పంపించినచో ప్రజా పాలన**
**దినపత్రికలో ప్రచురించబడును**

# కార్మిక సమ్మెలు .. లెనిన్ బోధనలు

''కార్మికుని వేతనాలు యజమాని, కార్మికుడి మధ్య ఒప్పందం ద్వారా నిర్ణయించబడతాయి. ఈ దశలో వ్యక్తి గతంగా కార్మికుడు శక్తిహీనుడు. అందుకే తమ డిమాండ్ల కోసం ఉమ్మడిగా పోరాడాలని అనుభవం నుండి కార్మికులు స్పష్టంగా గుర్తిస్తారు. యజమానులు వేతనాలు తగ్గించకుండా లేదా వేతనాలు పెంచుకునేందుకు సమ్మెలు నిర్వహించవలసి వస్తుంది. కార్మికులు సమ్మె చేయడం ద్వారా మాత్రమే ఉమ్మడిగా యజమానులను ప్రతిఘటించగలుగుతారు ఏదేమైనా, పెట్టుబడిదారీ సమాజం స్వభావం నుండి ఉత్పన్నమయ్యే సమ్మెలు, ఆ సమాజ వ్యవస్థకు వ్యతిరేకంగా కార్మిక-వర్గ పోరాటానికి నాందిగా మారతాయి''

**ప్రపంచమనే కావ్యానికి ప్రతిపదార్థం లెనిన్:** బతుకనే చిక్కు సమస్యకి పరిష్కారం లెనిన్ మార్క్సిజం అనేది ఒకరిద్దరి మేధో సిద్ధాంతం కాదు, అది కార్మికవర్గ విముక్తి మార్గం. శ్రమజీవే సమస్త సంపదకు సృష్టికర్త. కార్మికుల శారీరక, మానసిక శ్రమలే సమాజ పురోగతికి రథచక్రాలు. అంతటి ఉన్నతోన్నతమైన కార్మికులు ఆకలి, దారిద్ర్యం, నిరుద్యోగం లాంటి సకల అసమాన రుగ్మతల బారినుండి తనను తాను, తన చుట్టూ ఉన్న సకల జనావళిని విముక్తి చేసి సోషలిస్టు సమాజాన్ని నిర్మించడం నేటి చారిత్రక కర్తవ్యం అని మార్క్స్, ఎంగెల్స్ శాస్త్రీయంగా సిద్ధాంతీకరించారు. వారు అందించిన మార్క్సిజం అనే వజ్రాయుధాన్ని చేపట్టి వర్గపోరాటమనే కదనరంగమందు అమానవీయమైన, నీతిబాహ్యమైన, లజ్జాకరమైన పెట్టుబడిదారీ వ్యవస్థను దునుమాడి ప్రపంచంలో మొట్ట మొదటిసారి రష్యాలో సోషలిస్టు విప్లవాన్ని సాధించేసిన చిరస్మరణీయుడు లెనిన్. ఆయన అస్తమించి ఈ నెల 21 నాటికి వంద సంవత్సరాలు అవుతుంది. వంద సంవత్సరాల్లో సమాజం ఎంతగానో పురోగమించింది. శాస్త్ర, సాంకేతిక రంగాల్లో, ఉత్పత్తి విధానంలో అద్భుతమైన ఆవిష్కరణలు జరిగాయి, జరుగుతున్నాయి. దీని ఫలితంగా సంపద పెద్దఎత్తున సృష్టించబడుతుంది. అయితే లెనిన్ జీవించిన నాటి కంటే నేడు అతి కొద్ది మంది దగ్గరే లక్షల కోట్లు పోగుబడుతుంటే, అత్యధిక మంది దారిద్ర్యం, పేదరికం లాంటి సర్వకష్టాలతో కునారిల్లుతున్నారు. ఈ స్థితి నుండి సమాజాన్ని సమూలంగా మార్చకుండా అత్యధికుల వేదనలు, రోదనలు, బాధలు, కన్నీళ్లు నిర్మూలించడం సాధ్యం కాదు. ఇందుకు లెనిన్ బోధనల నుండి ముఖ్యంగా కార్మిక సమ్మెలు, వాటి ప్రాధాన్యతల గురించి ఆయన ఏం చేయాలని చెప్పాడో విస్తృతంగా అధ్యయనం చేయాలి. ఆంధ్ర రాష్ట్రంలో జరిగిన, జరుగుతున్న సమ్మెల నేపథ్యంలో ఇది మరింత అవసరం. అందుకు లెనిన్ శత వర్ధంతి సరైన సమయం. సమ్మెలు వాటి ప్రాధాన్యతల గురించి లెనిన్ అనేక సందర్భాల్లో వ్యాసాలు, కరపత్రాలు ప్రచురించారు. అందులో 1899లో 'సమ్మెలపై వైఖరి', 1901లో 'ఏం చేయాలి?', 1912లో 'ఆర్థిక, రాజకీయ సమ్మెల' గురించి రాసిన వ్యాసాలను నేటి నిర్దిష్ట పరిస్థితులకు అన్వయించి అధ్యయనం చేయడం, ఆచరించడం ఆ మహనీయునికి ఇచ్చే నిజమైన నివాళి.

**సమ్మెలు ఎందుకు జరుగుతాయి ?:** పెట్టుబడిదారీ వ్యవస్థ ఉన్నంత కాలం కార్మికవర్గ సమ్మెలు అనివార్యం అని లెనిన్ చెప్పాడు. ఎందుకంటే ఈ వ్యవస్థలో ఆస్తి అని చెప్పబడే భూమి, యంత్రాలు, పెట్టుబడి కొద్దిమంది దగ్గరే ఉంటాయి. ''భూ యజమానులు, ఫ్యాక్టరీ



యజమానులు కార్మికులను నియమించుకుంటారు. వారు మార్కెట్‌లో అమ్మడానికి అవసరమైన వస్తువులను ఉత్పత్తి చేయిస్తారు. యజమానులు, కార్మికులకు, వారి కుటుంబాలు కనీస జీవనాన్ని గడపడానికి సరిపడ వేతనాన్ని మాత్రమే చెల్లిస్తారు. అయితే కార్మికుడు తనకు ఇచ్చిన వేతనానికి మించి ఉత్పత్తి చేసే ప్రతిదీ ఫ్యాక్టరీ యజమానికి లాభంగా మారి అతని జేబులోకి వెళుతుంది. అత్యధికమంది ప్రజలు ఇతరులకు కూలి పని చేస్తారు. వారు తమ కోసం పని చేయరు. వేతనాల కోసం, యజమానుల కోసం పని చేస్తారు. యజమానులు ఎల్లప్పుడూ వేతనాలను తగ్గించాలని లేదా పెంచకుండా ఉండాలని చూస్తారు. కార్మికులకు ఎంత తక్కువ ఇస్తే, వారికి అంత ఎక్కువ లాభం చేకూరుతుంది. కార్మికులు తమ కుటుంబాలను పోషించుకోవడానికి, బిచ్చగాళ్ళుగా మారకుండా ఉండటానికి సాధ్యమైనంత ఎక్కువ వేతనం పొందడానికి ప్రయత్నిస్తారు. అందువల్ల, వేతనాలపై యజమానులు, కార్మికుల మధ్య నిరంతర పోరాటం జరుగుతూ వుంటుంది" అన్నాడు. పెరుగుతున్న ధరలు, పేదలకు దూరమవుతున్న ప్రభుత్వ సేవలు ఇప్పుడు పొందుతున్న వేతనాలను కూడా నిజవేతనాలుగా ఉంచవు. వేతనాల పెంపుదల పోరాటం పడిపోతున్న నిజవేతనాలను కాపాడుకోవడానికి, పెరుగుతున్న ధరల భారాలను తట్టుకోవడానికి కార్మికవర్గాన్ని అనివార్యంగా సమ్మెలకు, పోరాటాలకు సిద్ధంచేస్తుంది. "1930 నాటి మహా మాంద్యం కారణంగా ఏర్పడిన ఆర్థిక వినాశనాన్ని పరిష్కరించడానికి, పెట్టుబడిదారీ విధానాన్ని రక్షించే ప్రధాన లక్ష్యంతో సంక్షేమ రాజ్యం అనే కీన్స్ సిద్ధాంతం ఉద్భవించింది". సమ్మె పోరాటాలు వర్గ పోరాటాలుగా మారకుండా, తమ ఉనికిని ప్రశ్నార్థకం చేయకుండా ఉండడానికి పెట్టుబడిదారీ ప్రభుత్వాలు కార్మికులకు సమ్మె హక్కును ఇవ్వాల్సి వచ్చింది. అయితే సరళీకరణ విధానాల నేపథ్యంలో ఈ హక్కును కాలరాయడానికి ప్రపంచంలోని పెట్టుబడిదారీ దేశాలన్నీ ప్రయత్నిస్తున్నాయి. "అయితే ఒక్క కార్మికుడు ఒంటరిగా పోరాటం చేయడం సాధ్యమేనా? శ్రామిక ప్రజల సంఖ్య పెరుగుతోంది: రైతులు నాశనం చేయబడుతున్నారు. గ్రామీణ ప్రాంతాల నుండి పట్టణం లేదా ఫ్యాక్టరీల వద్దకు చేరిపోతున్నారు. భూస్వాములు, ఫ్యాక్టరీ యాజమాన్యాలు కార్మికుల ఉపాధిని దోచుకునే యంత్రాలను ప్రవేశపెడతాయి. నగరాలలో నిరుద్యోగుల సంఖ్య పెరుగుతోంది. యజమానికి వ్యతిరేకంగా కార్మికుడు స్వయంగా పోరాడటం అసాధ్యం. కార్మికుడు వేతనాలు పెంచమని కోరితే లేదా వేతన కోతను అంగీకరించకపోతే వీరిని బయటకు పంపి అంతకంటే తక్కువ వేతనాలకు పని చేయడానికి ఆకలితో గేట్ల వద్ద అనేక మంది ఉంటారు'' నిరుద్యోగాన్ని సృష్టించిన పాలకులే ఆ నిరుద్యోగ భూతాన్ని చూపి ఉపాధి పొందుతున్న కార్మికుల వేతనాలు పెంచకుండా అడ్డుకుంటారు. 125 ఏళ్ళ క్రితం లెనిన్ చెప్పిన మాటలు ఎంత అక్షర సత్యమో నేడు ఆంధ్ర రాష్ట్రంలో జరుగుతున్న అంగన్‌వాడీల సమ్మె సజీవ సాక్ష్యం. "పెట్టుబడిదారీ విధానంలో కార్మికులు ప్రతిఘటనను ప్రదర్శించలేనప్పుడు లేదా యజమానుల ఏకపక్ష చర్యలను అడ్డుకోలేనప్పుడు శ్రామిక ప్రజలపై భయంకరమైన అణచివేత కొనసాగుతుంది" అని హెచ్చరించాడు.

**సమ్మెల ప్రాముఖ్యత వాటి అణచివేత చర్యలు:** కుల, మత, ప్రాంతీయ, భాషాభేదాల కంటే తమ ఐక్యతే తమకు రక్ష అని గుర్తించడం సంఘ చైతన్యం. ఈ చైతన్యం చేసే పోరాటాలు, సమ్మెల ద్వారా వర్గ చైతన్యం వస్తుందని ఇలా వివరించారు. ''కార్మికుని వేతనాలు యజమాని, కార్మికుడి మధ్య ఒప్పందం ద్వారా నిర్ణయించబడతాయి. ఈ దశలో వ్యక్తిగతంగా కార్మికుడు శక్తిహీనుడు. అందుకే తమ డిమాండ్ల కోసం ఉమ్మడిగా పోరాడాలని అనుభవం నుండి కార్మికులు స్పష్టంగా గుర్తిస్తారు. యజమానులు వేతనాలు తగ్గించకుండా లేదా వేతనాలు పెంచుకునేందుకు సమ్మెలు నిర్వహించవలసి వస్తుంది. కార్మికులు సమ్మె చేయడం ద్వారా మాత్రమే ఉమ్మడిగా యజమానులను ప్రతిఘటించగలుగుతారు ఏదేమైనా, పెట్టుబడిదారీ సమాజం స్వభావం నుండి ఉత్పన్నమయ్యే సమ్మెలు, ఆ సమాజ వ్యవస్థకు వ్యతిరేకంగా కార్మిక-వర్గ పోరాటానికి నాందిగా మారతాయి'' అన్నాడు. "సమ్మెలు పెట్టుబడిదారులలో ఎల్లప్పుడూ భయాన్ని కలిగిస్తాయి. ఎందుకంటే అవి వారి ఆధిపత్యాన్ని అణగదొక్కుతాయి". అందువల్ల సమ్మెలను విచ్ఛిన్నం చేయడానికి తమ చేతుల్లోని సర్వ ఆయుధాలను వాడతారు. అధికారుల ద్వారా, పాలకపక్ష ప్రతినిధుల ద్వారా, పోలీసుల ద్వారా సామ, దాన, భేద, దండోపాయాలను ప్రయోగిస్తారు. మీడియా, సోషల్ మీడియాను ఉపయోగించి సమ్మె చేస్తున్న కార్మికులపై, వారిని బలపరుస్తున్న కార్మికవర్గ పార్టీలపై దుష్ప్రచారాలు, అబద్ధపు కట్టుకథలు, నిందారోపణలు చేస్తారు. ఇందుకు తాజా ఉదాహరణలు మన రాష్ట్రంలో జరిగిన ఉద్యోగ, ఉపాధ్యాయ ఆందోళనలు, మున్సిపల్, ఎస్ఎస్ఏ, అంగన్‌వాడీ కార్మికుల సమ్మెల సందర్భంగా జరుగుతున్న సంఘటనలు.

**సమ్మెలు వర్గ చైతన్యం:** కార్మికులు తమ వర్గ చైతన్యాన్ని వేగంగా పెంచుకోవడానికి సమ్మెలు ఎలా తోడ్పడతాయంటే "ప్రతి సమ్మె కార్మికులకు వారి స్థితి నిరాశాజనకంగా లేదని, వారు ఒంటరిగా లేరని గుర్తుచేస్తుంది. సమ్మెలు, సమ్మె చేస్తున్న వారిపైనే కాకుండా వారి పొరుగున ఉన్న కార్మికులపై విపరీతమైన ప్రభావాన్ని చూపుతాయి. సాధారణ, శాంతియుత సమయాల్లో కార్మికులు తన పనిని గొణుగుడు లేకుండా చేస్తారు. యజమానికి విరుద్ధంగా ఉండరు. సమ్మెల సమయంలో తమ డిమాండ్లను బిగ్గరగా చెబుతారు. తన వేతనాల గురించి మాత్రమే ఆలోచించరు. తన సభ్యులందరి గురించి ఆలోచిస్తారు." అంతేకాదు "సమ్మె కార్మికులకు యజమానుల బలం ఏమిటో, కార్మికుల బలం ఏమిటో అనుభవం నుండి బోధిస్తుంది. ఇది వారి స్వంత యజమాని గురించి మాత్రమే ఆలోచించ కూడదని ప్రభుత్వ యంత్రాంగం గురించి ఆలోచించేటట్లు చేస్తుంది. వేతనాలలో పెరుగుదలను ఇవ్వడానికి నిరాకరించినప్పుడు కార్మికులు ప్రతిఘటిస్తే, ఆ వేలాది మందిని విధుల నుండి బయటకు నెట్టేందుకు కూడా యాజమాన్యం, ప్రభుత్వాలు ప్రయత్నిస్తాయి. పెట్టుబడిదారీ వర్గం మొత్తం కార్మికవర్గానికి శత్రువు అని, తమ ఐక్య కార్యాచరణపై మాత్రమే ఆధారపడాలని కార్మికులు స్పష్టంగా గుర్తిస్తారు .సమ్మె వర్గ పోరాట పాఠశాల" లాంటిదని లెనిన్ బోధించారు. నేటి సమ్మెల అనుభవం ఇదే విషయాన్ని మరింతగా రుజువు చేస్తున్నది. "కార్మికులు తగినంత వర్గ స్పృహతో ఉన్నచోట మాత్రమే సమ్మెలు విజయవంతం అవుతాయి. సమ్మెకు అనుకూలమైన క్షణాన్ని ఎంచుకోగలుగుతారు" అన్నాడు. లెనిన్ యొక్క పై బోధనల నుండి మనం నేర్చుకోవలసిన గొప్ప పాఠం సమ్మెలో కార్మికులను సమీకరించడానికి సన్నాహక ప్రచారాలు, వర్గ స్పృహ, దృఢ నిశ్చయం, దృఢ సంకల్పాన్ని కలిగించడం ఒక ముఖ్యమైన వర్గ కర్తవ్యమని గుర్తించడం. సమ్మెను అణచివేయాలని చూస్తున్న యాజమాన్యాలు, ప్రభుత్వాల దౌర్జన్యాలకు వ్యతిరేకంగా కార్మికులు పోరాటాలు కొనసాగించాలి. సమ్మె చేస్తున్న కార్మికులకు వర్గ స్పృహతో ఆయుధాలు కల్పించకుండా, దీర్ఘకాలిక లక్ష్యమే కాదు, స్వల్పకాలిక లక్ష్యాలను కూడా సాధించే పోరాటాన్ని కార్మిక ఉద్యమం ముందుకు తీసుకెళ్లలేదు, ఈ వర్గ చైతన్యం బయటి నుండి కల్పించాలి. అందుకు కార్మికవర్గ పార్టీ తన యావత్ శక్తిని కేంద్రీకరించాలి. ప్రపంచీకరణ విధానాల నేపథ్యంలో దోపిడి తీవ్రత మరింతగా పెరిగిపోతుంది. కార్మికుల హక్కులను కాపాడడం, వేతనాలు, సౌకర్యాలు కల్పించడంలో పెట్టుబడిదారులకు ఆదర్శ యజమానిగా ఉండాల్సిన ప్రభుత్వాలే కార్మికుల హక్కులను కాలరాస్తున్నాయి. సమ్మె హక్కును హరించివేయడం లేదా సమ్మె డిమాండ్లను అంగీకరించకుండా కార్మిక ఉమ్మడి బలాన్ని అణచివేయడం ఈ విధానాల సారం. అందుకు ప్రతిగా విశాల కార్మిక, కర్షక పోరాటాలు అనివార్యం. వాటిని సమర్థవంతంగా నిర్వహించడమే లెనిన్‌కు మనం అర్పించే నిజమైన నివాళి.

## చకోర పక్షులు

నిరుద్యోగుల చిరు జీవితాలు
నిరంతరం రగిలే వేదనాగ్నులు !
ఉపాధి వెన్నెల కోసం ఆకాశం లోకి
ఆశగా ఎదురు చూసే చకోర పక్షులు..!
ఏళ్ల తరబడి ఉద్యోగాలు దొరకక
ఉదర పోషణార్థం ఉన్న ఊర్లు విడిచి
వలస పోతున్నారు కలతల కూలీలై..!?
ఉన్నత చదువు పూర్తి కాగానే
డిగ్రీ పట్టాలు చేతికి అందగానే
విద్యార్థులు నిరుద్యోగులుగా మారి
చిరుద్యోగాలు కోసం వెతుకులాట ..!
కంపెనీలు చుట్టూ చెప్పులరిగేలా తిరిగినా
పోటీ పరీక్షలను కష్టపడి తెగ రాసినా
ఉద్యోగ యోగం వారిని వరించక
నిర్వేదంతో బతుకుతున్న నిర్భాగ్యులెందరో..?
పాలకులు ప్రతి ఏటా ప్రకటిస్తామన్న
జాబ్ కాలెండర్ ప్రకటనకు జవాబుదారీ
లేదు..?
రాష్టాలలో పారిశ్రామికీకరణ విస్తరణ
మృగ్యం ..?
హోదా లేదా రికమండేషన్ వుంటే తప్ప
జాబ్ జవరాలు జాడ తెలియని పరిస్థితి..!?
స్వర్ణ భారతంలో ఏటేటా చదువుకుని
నిరుద్యోగుల శాతం నిలువెత్తుగా
పెరుగుతున్నది..!
ఏలికల కున్న రెండు నాలుకల విధానాల వల్ల
ప్రభుత్వ సంస్థలు పర్మినెంట్‌గా మూత
పడుతుంటే
నిరుద్యోగులు అనునిత్యం పెరుగుతూ
భారతమ్మకు పెను భారంగా మారారు..!?
ఇదేనా..మన నవయుగ భారతం..?
ఇంతేనా..నిరుద్యోగుల జీవితాలు..!?
వారి విలువైన చదువులు చివరికి
చట్టుబండలేనా..?



# మైండ్ గేమ్ లో మూడు పార్టీలు...

హైదరాబాద్, జనవరి 17,: ప్రజాపాలన ప్రతినిధి: రేవంత్ నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీ దూకుడుగా వ్యవహరిస్తోంది. బీఆర్ఎస్ ను ఓడించి, రాష్ట్రంలో అధికారాన్ని హస్తగతం చేసుకుంది. కానీ ఆ పార్టీకి మొదటి రోజు నుంచి ప్రభుత్వం కూలిపోతుందనే హెచ్చరికలు వినిపిస్తూనే ఉన్నాయి. అందుకే రేవంత్ రెడ్డి కూడా తమ పార్టీ ఎమ్మెల్యేలకు గాలం వేయాలని బిఆర్ఎస్ ప్రయత్నిస్తే, తాను కూడా తగ్గే ప్రసక్తి ఉండదని మీడియా ముఖంగా హెచ్చరికలు కూడా జారీ చేశారు. అయితే తెలంగాణ రాజకీయాల్లో ఏం జరిగినా లోక్ సభ ఎన్నికలు కీలకం. అందకే మైండ్ గేమ్ పాలిటిక్స్ ప్రారంభించారన్న అభిప్రాయం వినిపి స్తోం ది.తెలంగాణాలో మూడు ప్రధాన పార్టీలకూ లోక్ సభ ఎన్నికలు ఎంతో కీలకమైనవి. అసెంబ్లీ ఎన్నికల్లో పరాజయం పాలైన బిఆర్ఎస్.. లోక్ సభ ఎన్నికల్లో మెజారిటీ సీట్లు గెలుచుకుని, పోయిన ప్రతిష్ఠను నిలబెట్టుకోవాలనే పట్టుదలతో ఉంది. అందులో భాగంగా కేసీఆర్ కూడా పార్లమెంటుకు పోటీ చేయాలని ఆలోచిస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఆయనతోపాటే కేటీఆర్, హరీశ్ రావు కూడా లోక్ సభ ఎన్నికల బరిలోకి దిగుతారని తెలుస్తోంది. అగ్రనాయకులు పోటీ చేయడంవల్ల పార్టీ కేడర్ లో నూతనోత్సాహం వస్తుందనీ, పార్టీకి చెందిన మిగిలిన అభ్యర్థులు కూడా ఈ ఎన్నికలను ప్రతిష్ఠాత్మకంగా భావిస్తారన్నది కేసీఆర్ వ్యూహం. రానున్న లోక్ సభ ఎన్నికల్లో సత్తా చూపించకపోతే, క్యాడర్ నిరుత్సాహ పడటంతోపాటు కొందరు ఎమ్మెల్యేలు అధికార పార్టీలోకి దూకే ప్రమాదం లేకపోలేదని సీనియర్ నాయకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.కప్పల తక్కెడలాంటి పార్టీని రేవంత్ తనదైన శైలిలో ఏకతాటిపై రేవంత్ నడిపిస్తున్నారు. పార్టీ అధిష్ఠానం వద్దకు వెళ్లినప్పుడల్లా ఉప ముఖ్య మంత్రి భట్టిని వెంటబెట్టుకుని మరీ వెళ్తున్నారు. సహచర మంత్రులకు, ఎమ్మెల్యేలకూ తగిన ప్రాధాన్య మిస్తూ, పార్టీలో అసమ్మతులకూ, అసంతృప్తులకూ చోటివ్వకుండా చూసుకుంటున్నారు. త్వరలో నామినేటెడ్ పోస్టులు భర్తీ చేయబోతున్నారు. పార్టీ ఇచ్చిన హామీలను పట్టాలెక్కించేందుకు ప్రయత్నిస్తున్నారు. లోక్ సభ ఎన్నికలు కాంగ్రెస్ పార్టీకి, రేవంత్ కు ఎంతో కీలకం. ఈ ఎన్నికల్లో మెజారిటీ సీట్లు సాధించలేకపోతే, పార్టీలో అసమ్మతులు, అలజడులు తప్పకపోవచ్చు. ఈ ప్రమాదాన్ని గ్రహించిన రేవంత్? పార్టీ అధినేత్రి సోనియాగాంధీని తెలంగాణానుంచి పోటీ చేయించేందుకు పావులు కదుపుతున్నారు. దీనికి సోనియా కూడా సూత్రప్రాయంగా అంగీకరించినట్లు కనబడుతోంది. అదే జరిగితే కాంగ్రెస్ కు ప్లస్ పాయింటేనని చెప్పవచ్చు. క్యాడర్ లోనూ, పార్టీ నాయకుల్లోనూ నూతనోత్సహం వస్తుంది.బీజేపీ కూడా తెలంగాణాలో లోక్ సభ ఎన్నికలను ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంటోంది. అసెంబ్లీ ఎన్నికలకు ముందు పార్టీ అధ్యక్షుడు బండి సంజయ్ ను తప్పించి ఘోర తప్పిదం చేసిన బీజేపీ, లోక్ సభ ఎన్నికల్లో స్వయంకృతాపరాధాలకు చోటు ఇవ్వకుండా జాగ్రత్త పడుతోంది. గత లోక్ సభ ఎన్నికల్లో నాలుగు ఎంపీ సీట్లను గెలుచుకున్న బీజేపీ, ఈసారి మల్కాజ్ గిరి, జహీరాబాద్ స్థానాలపైనా దృష్టి పెట్టింది. రానున్న లోక్ సభ ఎన్నికలకోసం రాజస్థాన్ కు చెందిన సీనియర్ నేత చంద్రశేఖర్ ను తెలంగాణ రాష్ట్ర బిజెపి ప్రధాన కార్యదర్శిగా నియమించింది. రాజస్థాన్ అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ విజయం వెనుక చంద్రశేఖర్ కృషి ఎంతో ఉంది.లోక్ సభ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా మూడు ప్రధాన పార్టీలు మైండ్ గేమ్ కు తెరలేపాయి. ప్రత్యర్థుల ఓటు బ్యాంకును కొల్లగొట్టడమే ధ్యేయంగా ఒకదానిని మించి మరొకటి మైండ్ గేమ్ ఆడుతున్నాయి. కాంగ్రెస్ పార్టీలో కొందరు ఎమ్మెల్యేలు కేసీఆర్ తో టచ్ లో ఉన్నారనీ, ఏ క్షణాన్నయినా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కేసీఆర్ కూలుస్తారని సంజయ్ వ్యాఖ్యానించారు. కేసీఆర్ పై విరుచుకుపడటం ద్వారా బీఆర్ఎస్ తమకు దగ్గర చుట్టం కాదని స్పష్టం చేయడమే బండి సంజయ్ లక్ష్యం. అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమితో నిరాశ చెందిన పార్టీ కేడర్ ను కూడగట్టి, లోక్ సభ ఎన్నికల్లో గెలిచే ఉద్దేశంతో బిఆర్ఎస్ మైండ్ గేమ్ కు తెరతీసింది. సీనియర్ నేత కడియం శ్రీహరి చేసిన వ్యాఖ్యలు ఇందులో భాగమే. 'పార్టీ కార్యకర్తలు ఏడాది ఓపికపడితే మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పాటవుతుంది. సింహం రెండడుగులు వెనక్కి వేసిందంటే అందుకు కారణం, లక్ష్యంపై లంఘించడానికే. కేసీఆర్ కూడా అలాగే తిరిగివస్తారు' అంటూ పార్టీ కేడర్ ను ఉత్సాహపరిచే ప్రయత్నం చేశారు. పైగా ఆయన కొన్ని లెక్కలు కూడా చెప్పారు. బీఆర్ఎస్ పార్టీకి ఉన్న 39 సీట్లకు, ఎంఐఎం ఏడు సీట్లు, బిజెపి 8 సీట్లు కలిపితే మొత్తం 54. మరికొందరు కాంగ్రెస్ ఎమ్మెల్యేలను లాగేస్తే, ప్రభుత్వం ఏర్పాటు చేయడం కష్టమేమీ కాదు' అన్నారాయన. ప్రజాస్వామ్యబద్ధంగా గెలిచి, ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన పార్టీని గద్దె దించితే, అప్రతిష్ఠ మూటగట్టుకోవాల్సి ఉంటుందన్న విషయం ఆయనకు తెలియనిది కాదు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి నెల రోజులైనా కాకముందే కేటీఆర్, హరీశ్ కూడా ఆరోపణలు సంధించడం మొదలుపెట్టారు. నిజానికి, కొత్తగా ఏర్పడిన ప్రభుత్వానికి కాస్త సమయం ఇవ్వాలనేది వారికి తెలియని విషయం కాదు. కానీ, లోక్ సభ ఎన్నికలు ముంచుకొస్తున్న తరుణంలో చేతులు కట్టుకుని కూర్చుంటే, కేడర్ మరింత నిరుత్సాహ పడుతుందనేది వారి ఆలోచన. అందుకనే రుణమాఫీ, ఐదు హామీల అమలు వంటి అంశాలపై అధికార పార్టీపై ఆరోపణలు గుప్పిస్తున్నారు. లోక్ సభ ఎన్నికలకు నోటిఫికేషన్ కూడా వెలువడకముందే, పార్టీలు ఇంత దూకుడుగా ఉన్నాయి. ఎన్నికలవేడి రాజుకున్నాక, ఈ మైండ్ గేమ్ మరింత తీవ్రతరం అవుతుంది. ఎవరు పైచేయి సాధిస్తే వారికి మెరుగైన ఫలితాలు రావొచ్చు.

## మిరియాల రమణ గుప్తా ను పరామర్శించిన మల్లు నందినివిక్రమార్క



మధిర రూరల్ జనవరి 17 ప్రజాపాలన ప్రతి నిధి మున్సిపాలిటీ పరిధిలో బుధవారం నాడు ఇటీవల మో కాళ్ళ శస్త్రచికిత్స చేయించుకుని ఇంటి వద్ద విశ్రాంతి తీసు కుంటున్న మధిర పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మిరియాల రమణ గుప్తా ని పరామర్శించిన తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఆర్థిక ప్రణాళిక విద్యుత్ శాఖల మంత్రివర్యులైన మల్లు భట్టి విక్రమార్క సతీమణి అమ్మ ఫౌండేషన్ చైర్మన్ లిమల్లు నందినివిక్రమార్క వారితో పాటు వివిధ హోదాల్లో ఉన్న కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు ప్రజాప్రతినిధులు కార్యకర్తలు అభిమానులు ఉన్నారు

## శివాలయంలో హుండీ పగలగొట్టిన దుండగులు

మధిర రూరల్ జనవరి 17 ప్రజాపాలన ప్రతినిధి మం డలం పరి ధిలో కృష్ణా పురంలో శివాలయం లోని హుండీ పగలగొట్టి దానిలో సొమ్మును చోరీ చేసిన గుర్తు తెలియని వ్యక్తులు.ఇటీవల కాలంలో హుండీలు మీద కన్నేస్తున్న కొంతమంది అల్లరి చిల్లర వ్యక్తులు. దుర్వ్యసనాలకు బానిసలై హుండీలను పగలగొట్టి చోరీ చేస్తుండడంతో దేవాలయాల్లో హుండీలను జాగ్రత్తగ చేయాలిమరియు ఇలాంటి దుండగులనుపని గట్టి శిక్షించాలని స్థానికులు కోరుతున్నారు



# టార్గెట్..మజ్లీస్....

హైదరాబాద్, ప్రజాపాలన ప్రతినిధి: తక్కువ మెజార్టీతో ఎంఐఎం గెలిచిన స్థానాలపై ఫోకస్ పెట్టింది కాంగ్రెస్ పార్టీ. అయితే ఇదే క్రమంలో తక్కువ మెజార్టీతో గెలిచిన స్థానాల్లో తమ పార్టీ బలోపేతం కోసం ఎంఐఎం తీవ్ర ప్రయత్నాలు చేస్తోంది. ఉదయం నుంచి రాత్రి వరకు తక్కువ మెజార్టీతో గెలిచిన నియోజకవర్గాల్లోనే మకాం వేశారు అసదుద్దీన్ ఒవైసీ. పాతబస్తీలో కాంగ్రెస్ ఏర్పాటు చేసిన సమావేశంతో డైలామాలో పడింది ఎంఐఎం పార్టీ. చాదర్?ఘాట్?లోని దివాన్ బాంకెట్ హాల్?లో ముస్లింల సమస్యలపై తహ్రీక్ ముస్లిం షబ్బన్ జాయింట్ యాక్షన్ కమిటీ సమావేశం ఏర్పాటు చేశారు. అందులో ముఖ్య అతిధిగా ఏఐసీసీ ఇంచార్జ్ దీపాదాస్ మున్షీ, హైదరాబాద్ ఇంచార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్, సమావేశంలో పాల్గొన్న హైదరాబాద్ డీసీసీ అధ్యక్షులు సమీర్ ఉల్లాహ్, మలక్‌పేట అసెంబ్లీ ఇంచార్జ్ షేక్ మహమ్మద్ అక్బర్, సికింద్రాబాద్ డీసీసీ అధ్యక్షులు అనిల్‌కుమార్ యాదవ్ తదితరులు హాజరయ్యారు.ఏఐసీసీ ఇంచార్జ్ దీపాదాన్ మున్షీతో పాటు హైదరాబాద్ ఇంచార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను ముస్లిం షబ్బన్ జాయింట్ యాక్షన్ కమిటీ అధ్య క్షుడు తహ్రీక్ సత్కరించారు. హైదరాబాద్ ఇంచార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ హైదరాబాద్‌లో ఎమ్మెల్యేలు లేనందున నన్ను ఇంచార్జ్ మంత్రిగా ముఖ్యమంత్రి నియ మించారన్నారు. ప్రజాపాలన ద్వారా దరఖాస్తులు స్వీకరించడం జరి గింది. హైదరాబాద్ అభివృద్ధి మీద కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక పోకస్ పెట్టిందని వివరించారు. స్కూల్స్, హాస్పిటల్స్, నీటి సమస్యలు ఏవి ఉన్నా పోటీ చేసిన అభ్యర్థుల దృష్టికి తీసు కురండన్నా రు.హైదరాబాద్ ఏఐసీసీ ఇంచార్జ్‌గా దీపాదాస్ మున్షీ అనుభవం ఉన్న వ్యక్తి వారి నేతృత్వంలో మరింత ముందుకు వెళ్దామని దిశానిర్దేశం చేశారు. కాంగ్రెస్ పార్టీ లోక్‌సభ ఎన్నికలను ప్రతిష్టా త్మకంగా తీసుకుంది. ప్రజా సమస్య లను ఇంచార్జ్‌ల ద్వారా తమ దృష్టికి తీసుకురండన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన అన్ని హామీలు నెరవేరు స్తామని తెలిపారు. నెల రోజులు కూడా పూర్తి కాకముందే మీ హామీలు ఏమయ్యాయని కొందరు కాంగ్రెస్?ను విమర్శిస్తున్నారు. అయితే 10 సంవత్సరాలు అధికా రంలో ఉండి ఎన్ని హామీలు నెరవేర్చారని పొన్నం ప్రభాకర్ విమర్శించారు. డబుల్ బెడ్రూం ఏమయ్యాయి, ముస్లింలకు 12 శా తంరిజర్వేషన్లు ఎందుకు ఇవ్వ లేదు. తాము అధికారంలోకి వచ్చిన 24 గంటల్లోనే మహిళలకు ఉచిత బస్సు, ఆరోగ్య శ్రీ కింద 10 లక్షల వరకు చికిత్స అంది స్తున్నామని వివరించారు మంత్రి పొన్నం ప్ర భాకర్. ప్రజా పాలన ద్వారా దర ఖాస్తులు స్వీకరి ంచాం. వాటి డేటా ఎంట్రీ జరుగుతుందని పేర్కొ న్నా రు.

## తత్వం...బోధపడినట్టుంది...

వరంగల్, జనవరి 17,:ప్రజాపాలన ప్రతినిధి:తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో కీలకంగా మారిన పార్టీ టీఆర్ఎస్. 14 ఏళ్ల పోరాటం ఫలితంగా ప్రత్యేక రాష్ట్రం సిద్ధించింది. దీంతో ఉద్యమ సారథిగా ఉన్న కేసీఆర్ పార్టీ టీఆర్ఎస్‌ను 2014 ఎన్నికల్లో తెలంగాణ సమాజం గెలిపించింది. తెలంగాణ ఆకాంక్షలు నెరవేరుస్తారని అందరూ ఆశించారు. కానీ, ప్రజల ఆకాంక్షకు విరుద్ధంగా పాలనను సాగించారు. 2018లో ముందస్తు ఎన్నికలకు వెళ్లిన కేసీఆర్? మాయ మాటలతో ప్రజలను మభ్యపెట్టారు. దీంతో రెండోసారి గతంకంటే ఎక్కువ సీట్లు ఇచ్చారు. కానీ, కేసీఆర్ అండ్ ఫ్యామిటీ అహంకారం పెరుగడం మినహా.. ప్రజలకు ఎలాంటి ప్రయోజనం చేకూరలేదు. దీంతో 2023 అసెంబ్లీ ఎన్నికల్లో అధికారంలో నుంచి తప్పించారు. ఎదుటి పార్టీల్లో తప్పులు ఎత్తి చూపిన గులాబీ నేతలు తమ తప్పులను కూడా రైటే అన్నట్లుగా ప్రచారం చేసుకున్నారు. తెలంగాణకు తామే దిక్కు అన్నట్లుగా రాచరిక పాలన తరహాలో వ్యవహరించారు.చేతులు కాలాక ఆకులు పట్టుకున్న సమెతలా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తర్వాత తత్వం బోధపడినట్లు ఉంది. అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి, మరోవైపు లోక్‌సభ ఎన్నికలు సమీపిస్తుండడంతో కేసీఆర్ పార్లమెంట్ నియోజకవర్గాల వారీగా సమీక్షలు నిర్వహిస్తున్నారు. ఓటమి నుంచి బయటపడి.. గెలుపు బాట పట్టేందుకు యత్నిస్తున్నారు. క్యాడర్‌కు ధైర్యం చెబుతున్నారుఇప్పటికే ఏడు ప్లామెంట్ నియోజకవర్గాల సమీక్షలు ముగిశాయి. ఈ సమీక్షల్లో మాట్లాడిన నేతల్లో చాలామంది కేసీఆర్, కేటీఈఆర్, కవిత, హరీశ్‌రావుల వ్యవహారశైలినే తప్పుపట్టారు. ఓటమికి ప్రధాన కారణం ఈ నలుగురే అని వేలెత్తి చూపారు. పదేళ్ల పాలనలో పెరిగిన అవినీతి, అరాచకాలనూ ప్రస్తావించారు. ప్రజల్లో వ్యతిరేకతను గుర్తించడంలో విఫలమైనట్లు ఆరోపించారు.ప్రజల్లో తీవ్ర వ్యతిరేకతను మూటకట్టుకున్న సిట్టింగులకే కేసీఆర్ మూడోసారి టికెట్లు ఇవ్వడం బీఆర్ఎస్ ఓటమికి మరో కారణమని అంటున్నారు.

## మెదక్ లక్ష్యంగా అడుగులు

మెదక్, జనవరి 17,:ప్రజాపాలన ప్రతినిధి:రాష్ట్రంలో ప్రభుత్వంను ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ ఈసారి ఎలాగైనా పెద్ద ఎత్తున్న ఎంపీ సీట్లను గెలవాలని ప్రయత్నాలు ముమ్మరం చేసింది. అందులో భాగంగానే వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో మెదక్ లోక్‌సభ స్థానాన్ని గెలవాలని నిర్ణయం తీసుకుంది. అందులో భాగంగానే మెదక్ ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించే బాధ్యతను ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహాపై పెట్టిందట కాంగ్రెస్ అధిష్టానం. ఇప్పటికే ఆయనను మెదక్ లోక్ సభ ఎన్నికల కోఆర్డినేటర్‌గా నియమించారు. కానీ ఇక్కడ పార్టీ పరిస్థితి చూస్తే మాత్రం కొంత ఇబ్బందికరంగానే ఉన్నదని, సీరియస్‌గా తీసుకోకపోతే కష్టమే అని గుర్తించిన మంత్రి ఇప్పటి నుండే వ్యూహా రచనలు చేస్తున్నారట.మెదక్ ఎంపీ సీటు అనేది చాలా హాట్ సీట్ కావడంతో అన్ని పార్టీలు ఇక్కడ గెలవడానికి విశ్వ ప్రయత్నాలు చేస్తున్నాయి. ఇప్పటికే అందరి చూపు ఈ పార్లమెంట్ స్థానం పై ఉంది. ఈ క్రమంలోనే కాంగ్రెస్‌అధిష్టానం మెదక్ లోక్ సభ స్థానంపై ప్రత్యేక దృష్టి సారించి, ఉమ్మడి జిల్లా నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న మంత్రి దామోదర రాజనర్సింహాకు మెదక్లోక్సభ స్థానంలో కాంగ్రెస్పార్టీని గెలిపించే బాధ్యతలు అప్పగించిందట. ఇక్కడ ప్రియాంక గాంధీని పోటీలో ఉంచాలని అధిస్థానం ఆలోచనలు చేస్తుందట. మెదక్ లోక్సభ నియోజకవర్గ పరిధిలో మొత్తం 7 అసెంబ్లీ సెగ్మెంట్లు ఉండగా, ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో 6 చోట్ల బీఆర్ఎస్ విజయ కేతనం ఎగురవేసింది. సంగారెడ్డి, పటాన్చెరు, నర్సాపూర్, గజ్వేల్, దుబ్బాక, సిద్దిపేట బీఆర్ఎస్‌అభ్యర్థులు గెలుపొందగా, కేవలం ఒక్క మెదక్‌అసెంబ్లీ స్థానంలో మాత్రమే కాంగ్రెస్‌అభ్యర్థి గెలిచారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్రావు, మెదక్ మాజీ ఎంపీ కొత్త ప్రభాకర్రెడ్డి ఎమ్మెల్యేలుగా గెలిచిన గజ్వేల్, సిద్దిపేట, దుబ్బాక అసెంబ్లీ స్థానాల్లో బీఆర్ఎస్‌కు, కాంగ్రెస్‌కు లభించిన ఓట్లలో భారీ వ్యత్యాసం ఉంది. ఈ నేపథ్యంలో మెదక్ లోక్సభ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు అంత సులువయ్యే పరిస్థితి కనిపించడం లేదట. ఈ విషయాన్ని గమనించిన మంత్రి దామోదర రాజనర్సింహ మెదక్ పార్లమెంట్ పై సీరియస్ గా ఫోకస్ పెట్టారట. ఎప్పటికప్పుడు మెదక్ పార్లమెంటు పరిధిలో ఉన్న నేతలతో టచ్ లో ఉంటున్నారటరెండున్నర దశాబ్దాల కాలంగా మెదక్ పార్లమెంటు స్థానంలో బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు పట్టు బిగించి వరుస విజయాలతో మెదక్ లోక్సభ స్థానంలో పాగా వేశాయి. 1998లో జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో దివంగత కాంగ్రెస్ సీనియర్ నేత బాగారెడ్డి ఎంపీగా గెలుపొందగా, ఆ తర్వాత మళ్లీ ఇప్పటి వరకు కాంగ్రెస్ ఈ స్థానంలో గెలవలేదు. 2009 ఎన్నికల్లో అప్పటి టీఆర్ఎస్ అభ్యర్థిగా పోటీచేసిన విజయశాంతి ఎంపీగా గెలుపొందారు. 2014 ఎన్నికల్లో టీఆర్ఎస్ అధినేత కేసీఆర్, 2019లో అదే పార్టీకి చెందిన కొత్త ప్రభాకర్ రెడ్డి ఎంపీగా గెలుపొందారు. ఇలా మెదక్ స్థానాన్ని బీఆర్ఎస్ పార్టీ కంచుకోటగా మార్చుకుంది. మరో వైపు మాజీ మంత్రి హరీష్ రావు కూడా మెదక్ ఎంపీ స్థానంలో బీఆర్ఎస్ గెలిచేలా కార్యకర్తలకు దిశ నిర్దేశం చేస్తున్నారట. అసెంబ్లీ ఎన్నికలు అయిపోగానే మెదక్ పార్లమెంటు పై ఫోకస్ పెట్టి గ్రౌండ్ వర్క్ చేస్తున్నారట మాజీ మంత్రి హరీష్.ఈ పార్లమెంట్ పరిధిలో కాంగ్రెస్ పార్టీకి ఉన్న మరో సమస్య గ్రూప్ పాలిటిక్స్. గడిచిన అసెంబ్లీ ఎన్నికల్లో మెజారిటీ స్థానాల్లో ఓటమి పాలుకావడానికి, కాంగ్రెస్నాయకులందరు కలిసికట్టుగా పని చేయకపోవడమేనట. చాలామంది నేతల్లో ఓవర్కాన్ఫిడెన్స్, కొన్ని చోట్ల నాయకుల మధ్య వర్గ, విబేధాలలే ఓటమికి కారణమన్న అభిప్రాయం వ్యక్తమవుతుందట. ముఖ్యంగా సిట్టింగ్స్థానమైన సంగారెడ్డి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఓటమి చెందడం ఆ పార్టీకి పెద్ద షాక్ఇచ్చింది.

## అయోధ్య రామ మందిర నిర్మాణంలో తెలంగాణకు రెండో స్థానం..

హైదరాబాద్: ప్రపంచంలోనే మూడో అతిపెద్ద హిందూ ఆలయం.. భారతీయ సంస్కృతిని, వారసత్వాలకు నిలువెత్తు రూపం..అయోధ్య రామ మందిరం. అయోధ్యలో రామ మందిరం నిర్మాణం కోట్లాది హిందువుల కళ. అందుకే రామ మందిరం నిర్మాణం అనగానే కోట్ల రూపాయల నిధి సమారు?ర్చారు రామ భక్తులు. దేశంలోనే అయోధ్య రామ మందిర నిధి సేకరణలో తెలంగాణ రాష్ట్రం రెండో స్థానంలో నిలిచింది. అయోధ్య శ్రీ రాముని విగ్రహ ప్రతిష్ట ఉత్సవాలకు సిద్ధం అవుతుంది. అంగరంగ వైభవంగా ఇక్కడ ఆలయం నిర్మాణం జరగాలని చాలా మంది భక్తుల కోరిక మాత్రమే కాదు కోట్ల రూపాయల ఖర్చుతో కూడుకుంది కూడా. అందుకే ఆలయ నిర్మాణ ప్రాజెక్టు మొత్తం వ్యయం రూ. 2,000 కోట్లు అని అయోధ్య రామ జన్మభూమి ట్రస్ట్ ప్రకటించించింది. అంతే కాదు రామ మందిర నిర్మాణంలో ప్రతి ఒక్కరిని భాగస్వామ్యం చేయాలి అని నిర్ణయం తీసుకుంది అయోధ్య రామ జన్మభూమ్మి తీర్థ ట్రస్ట్ . అందులో భాగంగా రాష్ట్రంలో ప్రతి గడప నుండి రామ మందిరం నిర్మాణానికి నిధి సమకూర్చుకునేందుకు నిధి సేకర కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. విశ్వహిందూ పరిషత్, బజరంగ్ దళ్, సంఘ్ పరివార్ తదితర ధార్మిక సంస్థలు నిధి సేకరించారు. ఇలా సేకరించిన నిధిలో రాజస్థాన్, గుజరాత్ రాష్ట్రాల నుండి 250 కోట్ల రూపాయల నిధి సమకూరింది. ఇలా రాజస్థాన్, గుజరాత్?లు మొదటి స్థానంలో ఉండగా.. 170 కోట్ల రూపాయల నిధిని అయోధ్య రామ జన్మభూమి ట్రస్ట్?కు సమకూర్చి తెలంగాణ రెండవ స్థానంలో నిలిచింది. నిధి సేకరణతో పాటు జనవరి 22న ఉత్సవాల కోసం హైదరాబాద్ నుండి స్వామికి వెండి పాదుకలు, వెండి గొలుసులు తెలంగాణ నుండే వెళ్లడం అదృష్టంగా భావిస్తున్నారు. అయోధ్యకు ఉత్సవాల కోసం వచ్చే ప్రతినిధులకు, భక్తులకు జనవరి 16 నుండి మూడు నెలల పాటు కొందరు ఆరు నెలల పాటు మరి కొందరు అన్నదాన కార్యక్రమాలు చేయనున్నారు. అయోధ్యలో ఆహారానికి సంబంధించిన వితరణ కార్యక్రమానికోసం తెలంగాణ రాష్ట్రానికే అవకాశం రావడం సంతోషంగా ఉంది అన్నారు ధార్మిక సంస్థల ప్రతినిధులు. నిధి సేకరణతో పాటు సేవా కార్యక్రమాల్లో కూడా తెలంగాణ రాష్ట్ర భక్తులు ముందు ఉండడం సంతోషంగా ఉంది అన్నారు వీ హెచ్ పి సెక్రటరీ. జనవరి 22న రామ జ్యోతులు వెలిగించుకోవాలని కోరారు.

# అన్న అటు... చెల్లి ఇటు..

## మరి అమ్మ ఎటో..



విజయవాడ,,ప్రజా పాలన ప్రతినిధి :ఏపీ కాంగ్రెస్ పార్టీకి వైఎస్ షర్మిల కొత్త అధ్యక్షురాలుగా నియ మితుల య్యారు. ఏపీలో ఆయన సోదరుడు జగన్ మోహన్ రెడ్డి సొంత పార్టీ వైఎస్ఆర్‌సీపీ ద్వారా ముఖ్యమంత్రిగా ఉన్నారు. పార్టీ కోసం షర్మిల పాదయాత్ర సహా చాలా కష్టపడ్డారు. అయితే కారణాలేంటో తెలియదు కానీ చెల్లి షర్మి లను జగన్ దూరం పెట్టడంతో ఆ మె తన రాజకీయ లక్ష్యాలను అందుకోవడానికి తెలంగాణలో పార్టీ పెట్టుకున్నారు. కానీ అక్కడి రాజకీయ పరిస్థితుల్ని చూసిన తర్వాత మనసు మార్చుకుని ఏపీకి వచ్చేశారు. తండ్రి వైఎస్ జీవితాంతం ఉన్న కాంగ్రెస్ పార్టీకి అధ్యక్షులయ్యారు. అంటే అన్నతో చెల్లి పోటీ పడబోతున్నారు. మరి వీరిద్దరిలో తల్లి విజయలక్ష్మి మద్దతు ఎవరికి ఉండబోతోంది ?షర్మిల తెలంగాణలో పార్టీ పెట్టినప్పుడు విజయమ్మ పూర్తి మద్దతుగా నిలిచారు. పిల్లలిద్దరూ చెరో రాష్ట్రంలో రాజకీయం చేయాలని దేవుడు రాసి పెట్టారని చెప్పుకున్నారు. తెలంగాణలో వైఎస ఆర్‌సీపీ పోటీ చేయడం లేదు కాబట్టి అన్నా చెల్లెళ్ల మధ్య సవాల్ జరిగే అవకాశం కనిపించ లేదు.అందుకే విజయమ్మకు కూడా ఇద్దరి మధ్య ఎవరో తేల్చుకోవాల్సిన అవసరం రాలేదు. కానీ ఇప్పుడు సీన్ మారిపోయింది. షర్మిల తెలంగాణ నుంచి ఏపీకి వచ్చేశారు. షర్మిల నేరుగా తన అన్నతో ఢీకొనడానికి ఇష్టం లేకే తెలంగాణలో పార్టీ పెట్టారని గతంలో ప్రచారం జరిగిదం?. కానీ ఇప్పుడు పరిస్థితులు మారిపోయాయి. కాంగ్రెస్ పార్టీలో తాను స్థాపించిన పార్టీని విలీనం చేసేసి ఏపీలో తన అన్నను గట్టిగా ఢీకొనాలనే ధృఢ సంకల్పంతో షర్మిల రెడీ అయ్యారు. రాజకీయాల్లోకి వచ్చాక బలమున్న చోటే వెదుక్కోవాలి. లేకపోతే కష్టం. ఈ సూత్రం తెలియకుండా షర్మిల రాజకీయం చేయరని కాంగ్రెస్ వర్గాలు చెబుతున్నాయి. తెలంగాణలో ఆమె ప్రభావం దాదాపుగా లేదని ఇక ఏటూ తేల్చుకో వాలనుకుంటున్నారు కాబట్టి మొహ మాటాలు వదిలే యాలని అనుకున్నారని చెబు తున్నారు. ఏపీ కాంగ్రెస్ అధ్యక్షు రాలిగా షర్మిల వంద శాతం పార్టీ కోసం పని చేసే అవకాశం ఉంది. ఇలాంటి సమయంలో పిల్లల్లో విజయమ్మ సపోర్ట్ ఎవరికి అన్నది ఆసక్తికరంగా మారింది. ఇప్పటి వరకు విజయమ్మ కూతురు వైపే మొగ్గు చూపారు. కూతురుకు అం డగా నిలవడమే ప్రాధాన్య తాం శంగా తీసుకున్నారు. వైసీపీ గౌరవాధ్యక్షురాలిగా రాజీనామా చేసినప్పుడు అదే చెప్పారు. ఇద్దరు బిడ్డలు రెండు రాష్ట్రాల్లో రాజకీయం చేస్తారని చెప్పారు. కానీ ఇప్పుడు ఒకరిపైకి ఒకరు రాజకీయం చేసే పరిస్థితులు వచ్చాయి. షర్మిల ఏపీకి వచ్చేయాలనే నిర్ణయం తీసుకున్న తర్వాత షర్మిలను కట్టడి చేయాలని విజయమ్మపై జగన్ ఒత్తిడి తెచ్చారన్న ప్రచారం జరిగింది. తన ఇద్దరు పిల్లలు తనకు రెండు కళ్లని విజయమ్మ చెబుతూ వస్తున్నారు. అప్పుడు ఆమె రెండు కళ్లల్లో ఏదోక కంటికే ప్రాధాన్యం ఇవ్వక తప్పదన్న వాదన వినిపిస్తోంది. షర్మిళ వైపే విజయమ్మ నిలబడితే జగనుకు నైతికంగా భారీ దెబ్బ తగిలినట్టే భావిస్తారు. ఇప్పటికే తల్లి.. చెల్లెలను పట్టించుకోవడం లేదనే విమర్శలను జగన్ ఎదుర్కొంటున్నారు. ఇక షర్మిళ నేరుగా ఏపీ రాజకీయ రంగంలోకి దూకారు కాబట్టి నేరుగా జగన్ను విమర్శించే పరిస్థితి వస్తుందిమద్దతు ఇవ్వకుండా విజయమ్మ తటస్థంగా ఉంటారని వైసీపీ వర్గాలు నమ్ముతున్నాయి. కానీ ప్రస్తుతం విజయమ్మ షర్మిల వద్దే ఉంటున్నారు. రెండు, మూడు సార్లు షర్మిలతో కనిపిస్తే.. కుమార్తెకే ఆమె మద్దతు ఉన్నట్లుగా ప్రచారం జరుగుతుంది.

# ఆదానీ గ్రూప్ రూ.12,400 కోట్లు పెట్టుబడి..

(మొదటి పేజీ తరువాయి)

ఫార్మా రంగంలో గ్లోబల్ లీడర్‌గా ఉన్న ఆరాజెన్ లైఫ్ సైన్సెస్ హైదరాబాద్‌లో భారీ పెట్టుబడి ప్రణాళికలను ఎంచుకోవడంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. తెలంగాణ కొత్త ప్రభుత్వ సంకల్పాన్ని నెరవేర్చేందుకు ఈ పెట్టుబడులు దోహదపడుతాయని అన్నారు. అద్భుతమైన మౌలిక సదుపాయాలు సిద్ధించటంతో పాటు భవిష్యత్తుకు అవసరమైన శక్తివంతమైన పర్యావరణ వ్యవస్థ ఏర్పడుతుందని అన్నారు. కొత్త ఆవిష్కరణలతో ఇక్కడున్న ప్రతిభా నైపుణ్యాలకు మరింత గుర్తింపు వస్తుందని సీఎం రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు.రాబోయే అయిదేండ్లలో తమ సేవలను విస్తరించే ప్రణాళికను ప్రకటించటం సంతోషంగా ఉందని కంపెనీ సీఈవో మణి కంటిపూడి అన్నారు. హైదరాబాద్‌లో రూ. 2,000 కోట్ల పెట్టుబడులకు నిర్ణయం తీసుకున్నామన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో కొత్త ఔషధ ఆవిష్కరణలు, పరిశోధన సంస్థల కేంద్రంగా హైదరాబాద్ జాతీయ స్థాయిలో తనకున్న హెూదాను నిలబెట్టుకుంటుందనే విశ్వాసం కలుగుతోందన్నారు. తమ కంపెనీ విస్తరణకు తగినంత మద్దతు ఇచ్చిన తెలంగాణ ప్రభుత్వానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఆరాజెన్ లైఫ్ సైన్సెస్ విస్తరణతో హైదరాబాద్ దేశంలోనే కాంట్రాక్ట్ రీసెర్చ్ ఆర్గనైజేషన్ హబ్ గా మారనుంది. కొత్త డ్రగ్స్, డివైజ్‌లను కనుగొనేందుకు, అభివృద్ధి చేసేందుకు ప్రపంచవ్యాప్తంగా 1,000 మందికి పైగా ఆవిష్కర్తలకు హైదరాబాద్ సేవలందిస్తోంది. కొత్త ఔషదాల సృష్టి, అభివృద్ధి, తయారీ సేవల విభాగంలో ఆరాజెన్ కంపెనీకి 20 ఏళ్లకుపైగా అనుభవముంది. ఫార్మాస్యూటికల్, బయోటెక్నాలజీ రంగాలకు కాంట్రాక్ట్ రీసెర్చ్ అండ్ డెవలప్?మెంట్ సేవలను ఈ కంపెనీ అందిస్తోంది.

# నేటి నుండి రైతుల ఖాతాల్లోకి.. రైతు బంధు నిధులు

(మొదటి పేజీ తరువాయి)

రైతుల సంక్షేమం కోసం ఎన్టీఆర్ ప్రజల్లో చైతన్యాన్ని తీసుకొచ్చారంటూ పేర్కొన్నారు. ఈ సందర్భంగా.. రైతుబంధుతోపాటు.. రుణమాఫీపై కూడా తుమ్మల నాగేశ్వరరావు స్పందించారు. రెండు లక్షల రైతుల రుణమాఫీని దశలవారీగా రైతు ఖాతాల్లోకి జమ చేసేందుకు ప్రభుత్వం ప్రణాళిక రూపొందిస్తోందని.. రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు. ఎన్ని ఇబ్బందులు ఎదురైనా సరే, రైతు డిక్లరేషన్ ను అమలు చేసి తీరుతామని తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. ఇప్పటికే రెండెకరాల లోపు వ్యవసాయ భూమి కలిగిన 29 లక్షల మంది రైతులకు రైతు బంధు అందించామని, మిగతా రైతులకు కూడా రేపటి నుంచి వారి ఖాతాల్లో రైతు బంధు డబ్బులు జమ అయ్యేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. ఈ నెలాఖరు లోపు రైతులందరి ఖాతాల్లో రైతు బంధు నిధులు పడతాయన్నారు.. రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని, రైతాంగ ప్రయోజనాలే పరమావధిగా పని చేస్తామని అన్నారు. రైతాంగ అవసరాలు, కష్టాలు తెలిసిన వ్యక్తిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రైతుల సంక్షేమానికి చిత్తశుద్ధితో కృషి చేస్తున్నామని తెలిపారు. ఆర్థిక ఇబ్బందులు నెలకొని ఉన్నప్పటికీ రైతాంగ ప్రయోజనాల విషయంలో ఎంతమాత్రం రాజీ పడబోమని, ఎన్నికల సమయంలో రైతాంగ డిక్లరేషన్ లో పొందుపర్చిన ప్రతి హామీని నెరవేరుస్తామని మంత్రి భరోసా కల్పించారు. ఇప్పటికే రెండెకరాలలోపు వ్యవసాయ భూమి కలిగిన 29 లక్షల మంది రైతులకు రైతు బంధు అందించామని, మిగతా రైతులకు కూడా రేపటి నుంచి వారి ఖాతాల్లో రైతు బంధు డబ్బులు జమ అయ్యేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. ఈ నెలాఖరు లోపు రైతులందరి ఖాతాల్లో రైతు బంధు నిధులు పడతాయని స్పష్టం చేశారు. రైతులకు రుణమాఫీని అమలు చేసే విషయంలో కూడా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎంతో పట్టుదలతో కృషి చేస్తున్నారని అన్నారు. యాసంగి సీజన్‌లో రైతుబంధు వేయడానికి రూ.7,625 కోట్ల నిధులు అవసరం కాగా.. ఇప్పటివరకు ఎకరం లోపు పొలం ఉన్న 21 లక్షల మంది రైతులకు ప్రభుత్వం రూ.1,050 కోట్లు జమ చేసింది. మిగతా రైతులకు మనీ రావాల్సి ఉంది. మిగతా నిధుల కోసం కేంద్రాన్ని రూ.13,500 కోట్ల రుణం తీసుకునేందుకు అనుమతి కోరగా.. కేంద్రం రూ.9 వేల కోట్ల రుణం తీసుకోవడానికి అనుమతి ఇచ్చింది. వాటిలో 2 వేల కోట్లు ఈనెల వచ్చే అవకాశం ఉందని తెలిసింది. ఈ రుణం నుంచి కొంత రైతుబంధు పథకం కింద రైతులకు జమ చేసే అవకాశాలు ఉన్నాయి.

# అంబేద్కర్ విగ్రహావిష్కరణ పోస్టర్ ను విడుదల చేసిన విజయసాయిరెడ్డి, మొండితోక అరుణ్ కుమార్



తాడేపల్లి జనవరి 17 ప్రజా పాలన ప్రతినిధితాడేపల్లి లోని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో సామాజిక సమతా సంకల్పం సభ, సామాజిక న్యాయ మహా శిల్పం పేరుతో "డా.బీఆర్ అంబేద్కర్ విగ్రహ ఆ విష్కరణ" పోస్టర్‌ను రాజ్యసభ సభ్యులు విజయసా యిరెడ్డి, శాసనమండలి సభ్యులు డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్, ఎంపీ నందిగాం సురేష్, మంత్రి మే రుగ నాగార్జున, ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి, మాజీ ఎ మ్మెల్సీ జూపూడి ప్రభాకర్ రావు, మాజీ మంత్రి డొక్కా మాణిక్యవరప్రసాద్ తదితరులు విడుదల చేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణ్ కు మార్ గారు మాట్లాడుతూవిజయవాడ నడిబొడ్డున సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం ఏర్పాటు చేసిన అంబేద్కర్ మహా శిల్పం గొప్ప సామాజిక న్యా యానికి నిలువెత్తు రూపంగా నిలుస్తుందన్నారు. భార త రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశ యాలను, ఆలోచనలను తూచా తప్పకుండా పూర్తి స్థాయిలో అమలు చేసి బడుగు, బలహీన, దళిత వర్గాలకు ఉన్నత అవకాశాలు కల్పించి అగ్రస్థానంలో నిలబెట్టిన ఘనత ముఖ్యమంత్రి వైయస్ జగన్ మో హన్ రెడ్డి కే దక్కిందన్నారు. అంబేద్కర్ రాజ్యాంగ స్ఫూర్తితో మహిళా సాధికారత, సామాజిక సాధికా రత, దళితులను రాజ్యాధికారంలో భాగం చేయటం ఉండే లక్ష్యాలను సీఎం జగన్ కొనసాగిస్తున్నారని వివరించారు. ఈనెల 19 న రాష్ట్ర చరిత్రలోనే అద్భు త ఘట్టంగా జరుగుతున్న విగ్రహావిష్కరణ కార్యక్ర మానికి ప్రతి ఒక్కరు తరలిరావాలని.బాబాసాహెబ్ అంబేద్కర్ ను గౌరవించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని గుర్తు చేశారు ఈ కార్యక్రమంలో ప లు కార్పొరేషన్ల చైర్మన్లు, రాష్ట్రస్థాయి ఎస్సీ నేతలు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు

# భూకబ్జాదారులపై ఉక్కుపాదం..

(మొదటి పేజీ తరువాయి)

గతంలో ఫిర్యాదు చేసిన ఎదో ఒక వంక చూపించి బాధితులకు అన్యాయం చేసే విధంగా వ్యవహరించిన వారి గురించి కూడా ఆరా తీస్తున్నట్టుగా తెలుస్తోంది. బాధితుల నుంచి వివరాలు తీసుకున్న తరువాత సదరు అధికారులు ఏలాంటి చర్యలకు పూనుకున్నారు. నిందితుల పక్షాన ఏ విధంగా నిలిచారు అన్న విషయాలను తెలుసుకుంటున్నట్టు సమాచారం. ఇలాంటి చర్యలకు పాల్పడిన వారిపై కూడా శాఖాపరంగా చర్యలు తీసుకునే అవకాశాలు ఉన్నట్టుగా తెలుస్తోంది. అటు అక్రమాలకు పాల్పడిన వారిని, ఇటు వారికి కొమ్ము కాసిన అధికార యంత్రాంగాన్ని కూడా బాధ్యులను చేసినట్టయితే భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కావని ఉన్నతాధికారులు భావిస్తున్నట్టు సమాచారం.

# ప్రచారాలల్లో పాటలే...

నెల్లూరు, జనవరి 17,ప్రజాపాలన ప్రతినిధి :ఏపీ రాజకీయాల్లో పాటల పంచాయితీ పొలిటికల్ హీట్ పుట్టిస్తుంది. ఎలాగైనా అధికారంలోకి రావడం కోసం తమ ముందున్న అన్ని అవకాశాలను అనుకూలంగా మార్చు కుంటున్నాయి టీడీపీ ,వైసీపీ,జన సేన ఏటిపిపి పార్టీలు. ఇటీవల ఏపీలో అన్ని వర్గాల ప్రజలకు దగ్గర అయ్యేందుకు ఓటర్లను ప్రసన్నం చేసుకోవడానికి కార్యాచరణ సిద్ధం చేస్తున్నాయి. అందులో భాగంగానే పోటా పోటీగా పాటలను సిద్ధ చేసి తమ అఫిషియల్ పార్టీ అకౌంట్స్ లో రిలీజ్ చేస్తున్నాయి. ఇప్పటికే టీడీపీ, వైసీపీ, జన సేన పార్టీలు ఏటిపిపి పాటలను సిద్ధం చేసి ఒక్కొక్కటి విడుదల చేస్తున్నాయి. నాలుగు పార్టీలు పోటా పోటీగా పాటలను విడుదల చేయడం వెనుక ప్రధాన కారణం తమకు దూరంగా ఉన్న వర్గాలను దగ్గర చేసుకోవడమే. ఇటీవల చిన్న ,పెద్దా అనే తేడా లేకుండా ప్రతి ఒక్కరూ సోషల్ మీడియా యూజర్స్ గా ఉన్నారు. యూట్యూబ్, ఫేస్ బుక్, ఇన్‌స్టాగ్రామ్, ట్విట్టర్ లాంటి వాటిని ఎక్కువగా వినియోగిస్తున్నారు. దీనితో మూడు పార్టీల నేతలు వాటిని తమ ప్రచార అస్త్రంగా మార్చుకున్నాయి. యూట్యూబ్ షాట్స్, ఇన్‌స్టా రీల్స్ లో వైరల్ చేసేందుకు శ్రద్ధ తీసుకున్నాయి. ప్రొఫెషనల్ మ్యూజిక్ డైరెక్టర్లు, లిరిసిస్ట్, యాక్టర్స్, సింగర్స్, ఎడిటర్స్, డీవోపీలతో పాటలు సిద్ధం చేసి ప్రజల్లోకి వెళ్ళేలా ప్రమోట్ చేస్తు న్నాయి. వాటిలో ప్రత్యేకించి బాషా, యాసా, వేషం, సంస్కృతి, అభివృద్ధి, పరిపాలన, పార్టీ విధానాలు, సంక్షేమం పేరుతో మూడు పొలిటికల్ పార్టీలు ప్రచారంలో పాటలు విడుదల చేస్తూన్నాయి. అయితే ఏపీలో పొలిటికల్ పార్టీలు పాటలు సిద్ధం చేసి వాటిని తమకు అనుకూలంగా మార్చు కోవడం కొత్త అంశం కానప్పటికీ గత రెండు పర్యాయాలుగా ఎన్నికలు సమిపించే కొద్దీ పాటలు విడుదల చేస్తున్న ట్రెండ్ ఏపీ రాజకీయాల్లో పెరిగింది. గతంలో ఎన్నికల ప్రచారం కోసం ప్రజల్లోకి వెళ్ళేలా నేతల స్పీచ్‌లు, హామీలు సిద్ధం ప్రమోట్ చేస్తే ఈ మధ్య కాలంలో అందుకు బిన్నంగా స్పెషల్ సాంగ్స్ తో ప్రజల్లోకి వెళ్తున్నారు మూడు పార్టీల నేతలు.ఇ ప్పటికే టీడీపీ, జన సేన, వైసీపీ పార్టీలు పాటలు సిద్ధం చేసి మరీ తమ అఫిషియల్ పార్టీ అకౌంట్స్ లో విడుదల చేయగా ఇప్పుడు సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతున్నాయి.పోటా పోటీగా పాటలు సిద్ధం చేయడం వెనుక ప్రధాన కారణం ఏపీలో ప్రజల్లో వచ్చిన మార్పును తమకు అనుకూలంగా మార్చుకోవడం కోసమని అంటున్నారు రాజకీయ విశ్లేషకులు. గతంలో ఎన్నడూ లేనివిధంగా ఎపిలో ఈ కల్చర్ రావడం వెనుక భారీ స్ట్రాటజీ ఉందని అంటున్నారు . 2019 సార్వత్రిక ఎన్నికలకు ముందు జగన్ మోహన్ రెడ్డి పాదయాత్ర ముగిసిన తరువాత (రావాలి జగన్ కావాలి జగన్) అంటూ వైసీపీ విడుదల చేసిన పాట అప్పట్లో పొలిటికల్ సర్కిల్స్ సంచలనం సృష్టించింది. ఏపీ రాజకీయాల్లో ట్రెండ్ సెట్టర్ గా జగన్ మోహన్ రెడ్డిని నిలపడంలో రావాలి జగన్ కావాలి జగన్ సాంగ్ కూడా రాజకీయాలకు దూరంగా ఉన్న చాలా మందిని దగ్గర అయ్యేలా చేసింది. ఒక దశలో రాజకీయ ప్రత్యర్థులు కూడా తమ ప్రచారంలో అలసిపోయి రావాలి జగన్ కావాలి జగన్ అనే పాటను హమ్ చేసేలా ఉందని ఆ సాంగ్ వింటుంటే నాకు కూడా గూస్ బమ్స్ వచ్చాయని ఒక ఇంటర్వ్యూలో చెప్పుకొచ్చారు టీడీపీ సీనియర్ నేత మాజీ మంత్రి జేసీ ప్రభాకర్ రెడ్డి. ఆదే స్థాయిలో జగన్ గెలుపు ఉండేలా ఇంపాక్ట్ క్రియేట్ చేసిన సాంగ్ ఇప్పటికీ ట్రెండ్ సెట్టర్ గా ఉంది. నాటి నుంచి నేటి వరకు 33మిలియన్ వ్యూస్ తో దూసుకుపోతుంది. జగన్ కోసం ప్రత్యేకంగా ఐ ప్యాక్ రావాలి జగన్ కావాలి జగన్ సాంగ్ సిద్ధ చేయగా నేటికీ కూడా ప్రతి సభలో వైఎస్ జగన్ సాంగ్ ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుంది.ఏపీలో సాంగ్స్ రిలీజ్ చేయడం ప్రత్యేకంగా శ్రద్ద తీసుకుంటున్నాయి మూడు పార్టీలు. గత ఎన్నికలకు కొద్ది నెలల ముందే రావాలి జగన్ కావాలి జగన్ తరహాలో మరో ప్రత్యేక సాంగ్ సిద్ధం చేసి విడుదల చేసింది వైసీపీ. జగన్ కనెక్ట్స్ పేరుతో తమ అఫిషియల్ అకౌంట్లో (జెండాలు జత కట్టడం మీ అజెండా. జనం గుండెల్లో గుడి కట్టడమే జగన్ అజెండా.) (కుర్చీలో కూర్చోవడం మీ అజెండా కుర్చీలో ప్రజలు కూర్చోబెట్టడం ప్రజల అజెండా) అంటూ సాంగ్ రిలీజ్ చేసింది వైసీపీ. ఇప్పటికే సోషల్ మీడియాలో వైరల్ అవడంతో పాటు 1మిలియన్ దిశగా దూసుకుపోతోంది. ఇక మరోవైపు టీడీపీ సైతం ప్రజల్లోకి వెళ్ళేలా ప్రత్యేకంగా సాంగ్స్ సిద్ధం చేస్తుంది. అందులో భాగంగానే తాము ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలు అమలు చేసేలా ఒక్కో హమిపై ఒక్కో పాటను రిలీజ్ చేస్తుంది టీడీపీ. మహా శక్తి పేరుతో మహిళల కోసం టీడీపీ అమలు చేస్తామని చెప్పిన హామీలకు సంబంధించిన పాటను రిలీజ్ చేసింది.తెలంగాణ ఫోక్ సింగర్స్ డాన్సర్లతో కలిపి ఎన్నియాలో ఎన్నీయాలో అంటూ సాంగ్ సిద్ధం చేసి విడుదల చేసింది టీడీపీ. తాము అధికారంలో వస్తె ఏ హామీలు అమలు చేస్తాము అనే అంశాలను ఇందులో ప్రస్తావించింది.జనసేనా సైతం టీడీపీ, వైసీపీలకు పోటీగా పాటను సిద్ధం చేసి తమ అఫిషియల్ అకౌంట్ లో విడుదల చేసింది జన సేన (పరశు రాముడు వచ్చినాడురో చూడన్నా., ప్రజల కొరకు నిలిచినాడురో పవనన్న) అంటూ స్పెషల్ సాంగ్ రిలీజ్ చేసి ంది.ప్రభు త్వ వైఫల్యాలపై పవన్ కళ్యాణ్ చేసిన పోరాటం ప్రభుత్వం స్పంది ంచిన తీరును ప్రస్తావిస్తూ సాంగ్స్ సిద్ధం చేస్తుంది జన సేన పార్టీ మొత్తానికి ఎపిలో ఎన్నికల సంగతి ఏమో కానీ పాటల పంచాయితీ అప్పుడే మొదలైంది. ప్రత్యర్థులను టార్గెట్ చేసేలా ఎవరికి వారు తమకు అనుకూ లంగా పాటలు విడుదల చేస్తున్నారు చూడాలి మరి ఈ పాటలు ఏ మేరకు ఫలితాన్ని ఆయా పార్టీలకు ఇస్తాయో.

